


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 12 సెప్టెంబర్ 2025

పేజీలు 13


## నగర కార్పొరేషన్‌లో
# కమీషన్ల దందా..!

ఏ ఫైలు ముందుకు కదలాలన్నా.. టేబుల్ వారీగా పర్సెంటేజీలు ఇవ్వాల్సిందే..!




అనంతపురం నగర కార్పొరేషన్ కమీషన్ల దందాకు అడ్డాగా మారింది. అనంతపురం నగర అభివృద్ధిలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో దాదాపు 40 మంది కాంట్రాక్టర్లు గత రెండేళ్ల కాలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే... ఈ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయాల్సిన నగరపాలక సంస్థ అధికారులు కమీషన్ల దందాకు తెరలేపడంతో కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో బిల్లుకు ఒక్కో రేట్ కట్టి మరి వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు వాపోతున్నారు. సీనియర్ కాంట్రాక్టర్లకు పెద్దగా సమస్య లేకపోయినా.. మిగిలిన వారి పరిస్థితి దయనీయంగా మారింది.

02

■ అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

### అనంతపురం నగరపాలక సంస్థలో టేబుల్ డిమాండ్..

అనంతపురం నగరపాలక సంస్థలో ఏ బిల్లు మంజూరు చేయాలన్న టేబుల్ వారీగా డిమాండ్ నడుస్తోంది. అయితే ఆ టేబుల్ ఏమిటి..? ఏ టేబుల్ అధికారులు ఎంత అడుగుతున్నారు. ఇంతవరకు జరిగిన అభివృద్ధి పనులు ఏమిటి.. మంజూరు కావలసిన బిల్లుల మొత్తం ఎంత..? ఎందుకు పర్సెంటేజీలు డిమాండ్ చేస్తున్నారో.. పూర్తి ఆధారాలతో **"నేటి దినపత్రిక సూర్య"** పాఠకుల ముందుకు తీసుకురాబోతుంది.

### బిల్లులు పడక అప్పుల పాలవుతున్న కాంట్రాక్టర్లు..

**గుడ్‌విల్‌కు మించి కమీషన్లు ఇవ్వాల్సి వస్తోందని గగ్గోలు..**



## నియోజకవర్గంలో
# దంచికొట్టిన వాన

### రోడ్డుపై పడిన చెట్లు, ట్రాఫిక్ కు అంతరాయం

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో బుధవారం రాత్రి 11.30 గంటల నుండి గురువారం తెల్లవారే దాకా ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వాన దంచి కొట్టింది. రాయదుర్గంలో 16.6 మి.మీ. వర్షపాతం నమోదు అయింది. భారీగా కురిసిన వర్షం వల్ల వేదావతి, చిన్నహగరి నదులతో పాటు వాగులు, వంకలు, చెక్ డ్యాంలు పొంగిపొర్లాయి. గురువారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులకు రాయదుర్గం మండలంలోని టి. వీరాపురం బస్టాండ్ లో రెండు పెద్ద పెద్ద చెట్లు విరిగి రాయదుర్గం, కణేకల్లు రహదారిపై పడ్డాయి. రాత్రి 1.30 గంటలకు ఈ ఘటన జరుగగా, ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. బెస్త సుంకన్న కు చెందిన కిరాణా షెడ్డుపై పడడంతో షెడ్డు దెబ్బతినింది. రోడ్డుకు అడ్డంగా చెట్లు పడడంతో ఉదయం 8 గంటల వరకు సుమారు 6 గంటలకు పైగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి చెట్లను కోసి, పక్కకు వేయడంతో ట్రాఫిక్ అంతరాయం తొలగింది. రాయదుర్గం పట్టణానికి

మిగతా 2లో




### అద్దెకు తెచ్చిన మనుషులతో విజయోత్సవ సభలా..?

మంత్రులు నారా లోకేష్, సబితమ్మకి బురిడీ

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ కు టోకరా..

ఇదేందయ్యా ఇది మేము ఎక్కడ వినలే అంటున్నారు తెలుగు ప్రజలు

పిల్లి గుడ్డిదైతే... ఎలక ఏం చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాగే ఉంది ఇప్పుడు శ్యామ్ ఆడుతున్న నాటకంలో కూటమి ప్రభుత్వ వ్యవహారం.

# శ్యామ్ వాటెన్ ఐడియా..!

03

## విద్యుత్ శాఖలో
# బినామి వ్యవహారం




అనంతపురం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ పరిధిలో విద్యుత్ శాఖకు సంబంధించిన కీలక ఉన్నతాధికారి వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధానంగా ఉన్నతాధికారి వ్యవహార శైలిలో కిందిస్థాయి ఉద్యోగి కనుసన్నలలో మొత్తం వ్యవహారం కొనసాగుతోందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కిందిస్థాయి ఉద్యోగి మాటున ఉన్నతాధికారి

ఉన్నతాధికారికి బినామీగా కిందిస్థాయి ఉద్యోగి

విద్యుత్ శాఖలో తీవ్ర కలకలం రేపుతున్న వ్యవహారం

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :

ఆయన గతంలో కళ్యాణదుర్గంలో విధులు నిర్వహిస్తున్న సమయం నుంచి ప్రస్తుతం అనంతపురం ఉన్నతాధికారిగా వచ్చే వరకు మొత్తం వ్యవహారాన్ని ఆయన చక్కబెట్టారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఏడిఎం సెక్షన్ ఆఫీసర్‌గా సర్కిల్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి మొత్తం కీలక వ్యవహారాలలో ఉన్నతాధికారి కనుసన్నలలో ఈ వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

మిగతా 3లో

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి...

### ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి...



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: రాష్ట్ర సంఘం పిలుపు మేరకు.. మండలంలో ని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిరసన పోస్టరును విడుదల చేసి, నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలియజేస్తున్న డి. హీరేహాల్ మండల ఏపీటీఎఫ్ సభ్యులు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ రెడ్డి మాట్లాడు తూ.. ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న 4 కరువు భత్యంలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేయాలని,అన్ని రకాల బకాయిలను చెల్లించాలని, విద్యార్థుల చదువులకు ఆటంకం.. ఉపాధ్యాయులకు గుదిబండ అయిన అన్ని రకాల ఏపీపీ లను,అసెస్మెంట్ బుక్ లెట్లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి.జాఫర్ ,గౌరవాధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు, సీనియర్ కార్యకర్త అబ్దుల్ బారి, కార్యకర్తలు బి.ఆర్.సురేష్, కే.మనోహర్, రుక్మాంగద, కే.శ్రీదేవి, సి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.50,వేలు విరాళం ఇచ్చిన జికె కృష్ణమూర్తి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి ఆంజనేయ స్వామి నూతన నిర్మాణానికి 50 వేల రూపాయలు బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి గురువారం విరాళం అందించారు. ఈ సందర్భంగా జి కె కృష్ణమూర్తి మాట్లాడుతూ నూతన నిర్మానికి గ్రామ పెద్దలు ప్రజలు నా దృష్టికి తీసుకురాగా నా వంతు కృషి 50వేల రూపాయలు నూతన నిర్మాణానికి అందజేశానన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి నేను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంజునాథ్, నాగిరెడ్డిపల్లి రామాంజనేయులు, మాజీ కన్వీనర్ శివన్న యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో మృతి చెందిన గొర్రె

**భయాందోళనలో గొర్రెల కాపరులు**

**పర్యవేక్షణకు నోచుకోని అటవి శాఖ అధికారులు**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కోనాపురం, గొల్లపల్లి మధ్యలో గొర్రెల కాపరి బోయ జయమ్మ పొలంలో గొర్రెల మేస్తుండగా చిరుత పులి రెండు గొర్రెలను వేటాడి చంపి, గొర్రె కాపరిని బెదిరించింది. ఈ కాపరికి సుమారుగా రూ.20వేలు నష్టం జరిగినట్లు బోయ జయమ్మ, భర్త ఓబులేసు, కొడుకు ఈశ్వరయ్య తెలిపారు. కావున ఇలాంటి నష్టాలు జరగకుండా ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని, వన్య ప్రాణుల నుండి రక్షణ కల్పించాలని తెలియజేశారు. అడవి శాఖ అధికారులు కాపరికి న్యాయం చేయాలని స్థానిక రైతులు తెలియజేశారు.

## కమ్యూనిటి హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించండి

### రాష్ట్ర టిడిపి అద్యుక్షులను కలసిన యాధవ సంఘం నాయకులు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తపేట గ్రామ శివారులోని శ్రీ కృష్ణుడు దేవాలయం అవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని టిడిపి రాష్ట్ర అద్యక్షుడు పల్లా శ్రీనివాసులును గుత్తి యాదవ సంఘం నాయకులు విన్నపించారు. అనంతపురంలో టిడిపి రాష్ట్ర అద్యక్షుడు పల్లా శ్రీనివాసులు ను గుత్తి మండల యాదవ సంఘం అద్యక్షుడు శ్రీనివాసులు (108 శీనా), అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా, ఉపాద్యాక్షులు పవన్ మర్యాద పూర్వకంగా కలసి శాలువా పుష్ప గుచ్చంతో సత్కరించారు. యాదవ కలస్తుల సౌకర్యార్థం యాదవ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి సహకరించి నిధులు కేటాయించాలని కోరారు. దాంతో రాష్ట్ర అద్యక్షుడు సానుకూలంగా స్పదించి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు

# రుణపడి ఉంటాం

### ఎమ్మెల్యే సురేంద్రబాబు

**చంద్రబాబు మీద నమ్మకంతో భారీగా తరలి వచ్చిన ప్రజలు**

**త్వరలో బిటిపి పనులు పూర్తి చేస్తాం**

**114 చెరువులకు నీళ్లు నింపడమే కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యం**

**కళ్యాణదుర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కృషి చేస్తామన్నారు**

**పార్టీలకు అతీతంగా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా ముఖ్య ఉద్దేశం - ఎమ్మెల్యే సురేంద్ర బాబు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు తెలుగుదేశం పార్టీ రుణపడి ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సూపర్ సిక్స్ సభకు తరలి వచ్చారని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో బిటిపి పనులను ప్రారంభిస్తామని సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో 114 చెరువులకు నీళ్లు నిలువ చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 36 బి 1500 ఎకరాల ఆయకట్టు ద్వారా బ్రహ్మసముద్రం, సెట్టూరు, రూరల్ పరిధిలోని చాపరి ప్రాంతంలో 15000 ఎకరాలకు రైతులకు నీరు వస్తాయి



అని అన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ ను ఎన్నికల మ్యానుఫెస్టో చంద్రబాబు నాయుడు ప్రజలకు హామీ ఇచ్చారని, దాదాపుగా సూపర్ సిక్స్ హామీలను 80% కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని ఎమ్మెల్యే అన్నారు. జిల్లాలో కొన్ని నియోజకవర్గాలకు హంద్రీనీవా, హెచ్ ఎల్ సి ద్వారా నీరందుతున్నాయని, అయితే కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రాంతానికి ఎక్కడ అలాంటి సదుపాయాలు లేవని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గానికి అభివృద్ధికి కృషి చేస్తామని, బిటిపి, ద్వారా 114 చెరువులు నీళ్లు నింపి రైతుల ఆనందాన్ని చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు రోడ్లు బాగ లేక బస్సులు కూడా పోయే స్థితిలో లేదని ఆయన అన్నారు. ఇదే విషయం పంచాయతీ రాజ్ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ దృష్టికి తీసుకెళ్లగా రెండువేల కిలోమీటర్ల రోడ్లు పంచాయతీరాజ్ ద్వారా అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సురేంద్రబాబు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేపాల్ లో ఆంధ్ర వాసులను రక్షించడానికి కోసం సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభకు రాలేదని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారని నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, పట్టణ కన్వీనర్ శర్మాస్ వలి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, తెలుగు దేశం పార్టీ నాయకులు అన్వర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నగర కార్పొరేషన్‌లో కమీషన్ల దందా..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**ఏ ఫైల్ ముందుకు కదలాలన్నా..**

**టేబుల్ వారీగా పర్సంటేజీలు ఇవ్వాల్సిందే..!?**

నగరపాలక సంస్థలో అవినీతి పరాకాష్టకు చేరింది. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఇప్పటికే వారు అప్పుల పాలయ్యారు. నెలలు గడుస్తున్నా తమ ఫైల్ ముందుకు కదలకపోవడంతో వారిలో కొందరు బ్యాక్ డోర్ ఎంట్రీని ఆశ్రయించారు. అయితే.. ఇది కాంట్రాక్టర్లకు ఏమాత్రం మింగుడు పడని అంశంగా మారింది. టేబుల్ టేబుల్ కు పర్సంటేజీలు అడుగుతుండడంతో గుడ్‌విల్ కు మించి కమీషన్లు ఇవ్వాల్సి వస్తోందని వాపోతున్నారు. నగర అభివృద్ధి కోసం ముందుగా సొంత నిధులతో పనులు చేస్తే ఈ విధంగా రాబందుల్లా కార్పొరేషన్ లోని కొందరు అధికారులు పీక్కు తినడాన్ని వారు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా.. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లపై కక్ష సాధింపు మాని ప్రాధాన్యత క్రమంలోబిల్లులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామస్తులకు డెంగ్యూ, మలేరియా జ్వరాలపై అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వర్షాల నేపథ్యంలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు దోమల వ్యాప్తి నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. వైద్యాధికారి ఆధ్వర్యంలో మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పారామెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు రెండు బృందాలు వేరువేరుగా ఆమిద్యాల, రాకెట్ల గ్రామాల్లో గురువారం జ్వరాలు, లార్వా సర్వే చేపట్టారు. రాకెట్లలో హెల్త్ అసిస్టెంట్ రమేష్, భవాని, సిహెచ్ఓ ఆశాజ్యోతి, ఏఎన్ఎం ఐదు మంది ఆశా కార్యకర్తల బృందం జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి లార్వా ఉన్న నీటిలో అబేట్ ద్రావణం చల్లారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించిబ్ డెంగ్యూ, మలేరియా జ్వరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆమిద్యాలలో హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, ఏఎన్ఎం లు ఇందిరా, అనూష ఆశా కార్యకర్తల బృందం ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేపట్టారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ సర్వే నిర్వహిస్తున్న గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలని, జ్వర బాధితులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నీటి తొట్టెలు, డ్రమ్ములు, ఇతరత్రా పాత్రల్లో ఎక్కువ కాలం నీటి నిల్వలు ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తరచూ వాటిలో నీటిని తొలగించి శుభ్రపరచి దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గుర్తు చేశారు.

## నియోజకవర్గంలో దంచికొట్టిన వాన

▸▸ మొదటి పేజీ తరువాయి



తాగు నీరు అందించే విద్యుత్ లైన్ పై వీరాపురం వద్ద చెట్లు పడడం తో తాగునీరు సరాఫరాలో అంతరాయం ఏర్పడింది. అలాగే ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆర్ధరాత్రి నుండి పగలు 11 గంటల వరకు విద్యుత్ సరాఫరా లేకకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలోని కొట్టాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే సహాయకులు (భౌతిక శాస్త్రం) వెంకట జయశంకర్ పాఠశాలకు రూ.16,500లు విలువ చేసే మైక్ సెట్ బహుకరించారు. గురువారం ప్రధానోపాధ్యాయులు శేషగిరి కి భౌతిక శాస్త్రం సహాయకులు వెంకట జయశంకర్ పాఠశాలకు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన పాఠశాల సహాయకులు వెంకట జయశంకర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. జిల్లా స్థాయి అవార్డు అందుకున్నందుకు తన వంతు సాయంగా పాఠశాలకు మైక్ సెట్ వితరణగా అందించినట్లు ఉత్తమ అవార్డు గ్రహీత వెంకట జయశంకర్ తెలిపారు.

## ఆదిగానిపల్లిలో చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడి చిత్తడే !



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని ఆదికానపల్లి నుండి కనేకల్ కు రహదారి మొత్తం అధ్వాన స్థితికి చేరుకుందని చినుకు పడితే చాలు రోడ్ అంతా చిత్తడి చిత్తడి అయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. అదిగానిపల్లి నుండి కనేకల్లు కు వెళ్లాలంటేనే నరకంగా తయారయ్యిందని రోడ్లను చూస్తానే భయంగా ఉంటుందని చాలా మంది ఈ గుంతల రోడ్లలో ద్విచక్ర వాహనదారులు కిందకు పడి ఆసుపత్రి పాలు అయ్యారు అన్నారు. ఆది గాని పల్లి నుండి కొత్తపల్లి మీదుగా కనేకల్ వెళ్లాలంటేనే ప్రజలు నానాలో తండాలో పరిస్థితి ఏర్పడింది. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోయినా ఆటోలలో ద్విచక్ర వాహనాలలో తమ కార్యకలాపాలను ప్రజలు చేసుకుంటూ వస్తున్న రోడ్ల దుస్థితి వలన బయటికి రావాలంటనే అల్లాడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును వేయాలని అదిగానిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్యామ్ వాటెన్ ఐడియా..!!

ఏపీ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న తెలుగుదేశం పార్టీలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తర్వాత అంతటి స్థానం ఉన్న నారా లోకేష్ సొంత శాఖ అయిన విద్యా శాఖను భ్రష్టు పట్టిస్తున్న శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ స్కామ్ గురించి ఇదివరకు అనేక కథనాల్లో వివరించాం. ఇప్పుడు అద్దెకు తెచ్చిన మనుషులతో విజయోత్సవ సభ నిర్వహించడమే కాకుండా ఆడిన అబద్ధం ఆడకుండా మాటల మేడలు కట్టేశారు. కూటమి ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు మైలేజ్ తీసుకొచ్చిన మెగా డీఎస్సీ ని తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న శ్యామ్ ఏకంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను ఏ విధంగా పక్కదారి పట్టించి, రాష్ట్రస్థాయి అధికారులను ఏ విధంగా పాకల పార్టీలతో వశపరచుకుని కోచింగ్ టెండర్లు పొందారో తెలియంది కాదు.

**ఇదేందయ్యా ఇది.. మేము ఎక్కడ వినలే..**

శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ నిరుద్యోగులను ఏ విధంగా మోసం చేస్తారో ఇతరులు ఎవరు చెప్పాల్సిన పనిలేదు. తాజాగా అద్దె మనుషులను పిలిపించుకొని నిర్వహించిన విజయోత్సవ సభ వీడియో క్లిప్పింగ్స్ చూస్తే ఔరా.. శ్యామ్. నువ్వు ఎంత ఘటికుడివో తెలుస్తుంది. శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ వారు రూపొందించిన పుస్తకాలను ఒకసారి చదివి, రెండుసార్లు రివిజన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగం వచ్చేస్తుందట. ఇంతవరకు ఒకటి కాదు రెండు కాదు

**నారా లోకేష్‌కు బురిడీ..**
**విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌కు టోకరా..**

శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ వారు మాత్రం విద్యాశాఖ మంత్రి లోకేష్ అంటే లెక్కలేని తనమో.. ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ అంటే అసలు పట్టకపోవడమో తెలియదుగానీ.. ఎక్కడపడితే అక్కడ వారి పేర్లు ఉపయోగించుకోవడమే కాకుండా.. డీఎస్సీ కోచింగ్ టెండర్లు పొందడంలో కూడా విపరీతంగా వాడేసుకున్నారు. మరి మంత్రి లోకేష్ కు బురిడీ కొట్టిస్తే ఊరుకుంటారా..?

ఏకంగా 20వేల ప్రభుత్వ ఉద్యోగాలు శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు సంపాదించారని చెప్పుకొచ్చారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాలలో కాకుండా నేరుగా 20000 ఉద్యోగాలు భర్తీ చేయడం ఒక రాష్ట్ర ప్రభుత్వానికే కత్తి మీద సాము లాంటిది. అలాంటిది శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ వారు పోటీ పరీక్షల ద్వారా 20వేల ఉద్యోగాలను కైవసం చేసుకున్నామని తప్పుడు ప్రచారాన్ని చేసుకుంటున్నారంటే నిరుద్యోగులను మోసం చేయడం కాదా..? వారి పక్షాన నిలవాల్సిన ప్రభుత్వాన్ని దగా చేయడం కాదా..? అంటే.. శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ వారు చెబుతున్నది వింటే.. ఎవరికైనా.. వీరు అక్రమ పేపర్ లీక్ చేస్తే తప్ప.. ఇది సాధ్యపడదని విద్యావేత్తలు మేధావులు కుండ బద్దలు కొడుతున్నారు. ఏమో.. శ్యామ్ ఎంతటికైనా.. ఘటికుడే అన్న వాదన కూడా ఆయన సన్నిహిత వర్గాల్లో లేకపోలేదు.

# విద్యుత్ శాఖలో బినామి వ్యవహారం

» మొదటి పేజీ తరువాయి

సొంత శాఖ వారే సదరు ఉద్యోగి చేస్తున్న పెత్తనాలపై దుమ్మెత్తి పోస్తున్నారు. గతం లోనూ ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యవహారంలో ఏసీబీ కి పట్టుబడాల్సిన నేపథ్యంలో కీలకంగా వ్యవహరించి సదరు ఉద్యోగి ఆయనను పూర్తి సహకారం అందించి తప్పించినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన సదరు ఉద్యోగిని ఎలాంటి అనుమతులు లేకపోయినా అనంతపురంలో అన్ని విభాగాలకు సంబంధించి కీలకంగా వ్యవహరించి సర్దుబాట్లు చేస్తున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. సొంత శాఖ వారే ఉన్నతాధికారి వ్యవహారం సదరు బినామీ అధికారి వ్యవహారంపై ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. **మరో కథనంలో "నేటి దినపత్రిక సూర్య" ముందుకు తీసుకొస్తుంది**

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆవులెన్న ప్రాథమిక పాఠశాల నందు సెప్టెంబర్ 5వ తేదీన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం నాడు జిల్లా కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. మండలంలో యు శ్రీనివాసులు మరియు వరద అర్జున్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు రావడంతో గురువారం ఆవులన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రాజు మరియు బ్రాహ్మణపల్లి తాండ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణప్ప సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ అయిన టి తిప్పేస్వామి, దుద్దేకుంట, శిర్పి, ఎర్రగుడి ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సుబ్బారెడ్డి, సూర్యనారాయణ కొత్తపల్లి సురేష్ మరియు ఉపాధ్యాయులు లక్ష్మన్న డి వెంకటేశులు తిప్పేస్వామి తదితరులు పాల్గొని పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు వారు పనిచేసే పాఠశాలకు విద్యాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, ఆ కృషి ఫలితమే ఉత్తమ ఉపాధ్యాయులు రావడానికి కారణమైందన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి టిడిపి నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ ఆవులన్న గ్రామానికి చెందిన శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నిక కావడం మా గ్రామానికి గర్వకారణం అని, అలాగే మరిన్ని అవార్డులు తీసుకురావాలని తెలిపారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎస్ఎస్సి మోడల్ పేపర్లు ఇవ్వడానికి కృషి చేశామని, ఉత్తమ అవార్డులు రావడంతో తమ బాధ్యతలను మరింత పెంచిందని తెలియజేశారు.

# రైతులు మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## విత్తన శుద్ధి కచ్చితంగా అనుసరించాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మిరప పంట సాగు చేసిన రైతులు శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారుల సలహాలు సూచనలతో అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపడితే దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని కళ్యాణదుర్గం శాస్త్రవేత్త యుగంధర్, ఉద్యాన అధికారిని వై యామిని తెలిపారు. మండలంలోని నింబగల్లు గ్రామ సచివాలయంలో గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మిరప పంటలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. నల్ల తామర పురుగు నివారణకు ఫ్లూక్సా మెటామైడ్ 160 మి.లీ లేదా ఇమిడా క్లోఫైడ్ ( 40 శాతం ) 40 గ్రా లేదా స్పైరో టెట్రామేట్ (150 శాతం ) ఓ డి 160 ఎం ఎల్ చొప్పున అవసరాన్ని బట్టి మార్చి మార్చి పిచికారి చేస్తే మేలన్నారు. తెల్ల నల్లి నివారణకు స్పైరో మేనిపెన్ 0.8 ఎం ఎల్ లీటరు నీటికి లేదా డైపెన్ థయురాన్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. విత్తన శుద్ధికి కిలో విత్తనానికి రసం పీల్చే పురుగు నివారణకు 8గ్రా ఇమిడా క్లోప్రిడ్ ను తెగుళ్ళ నివారణకు 3 గ్రా మ్యాంకోజెబ్ మందులను కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# టిడిపి పై నమ్మకం కృతజ్ఞతలతో జనం తరలి వచ్చారు

## సూపర్ సిక్స్ సక్సెస్ పై మండల టిడిపి నాయకులు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ బహిరంగ సభకు విచ్చేసిన మండల ప్రజలకు మండల టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ పార్టీ పై నమ్మకం విశ్వాసం కృతజ్ఞతలతో ప్రజలు సభకు తరలి రావడంతో సూపర్ సిక్స్ సక్సెస్ అయిందని, టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లోనే ఎన్నికలలో ఇచ్చిన హామీలు ( సూపర్ సిక్స్ పథకాలను) రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారని పేర్కొన్నారు. రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, కోలుకోలేని దెబ్బతీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపారమైన అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి, సంక్షేమం చేయడానికి నడుం బిగించారన్నారు. ప్రపంచంలో ఆర్థికంగా ఏ దేశాలు అయితే అభివృద్ధి చెందాయో అక్కడికి వెళ్లి తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని వారికి ముఖ్యమంత్రి తెలియజేస్తున్నారన్నారు. నిరుద్యోగ సమస్యను తీర్చడానికి 15 నెలల్లోనే మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు, నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మండల ప్రజలకు పార్టీపరంగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పరిపాలించిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా వైయస్సార్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి చేశారన్నారు. గత ప్రభుత్వంలో జలయజ్ఞం అంటూ ఊరికే ప్రజలను మభ్య పెట్టారని. ఇప్పుడు కొత్తగా పోరుబాట అంటూ ప్రజలను అనవసరంగా రెచ్చగొడుతున్నారనీ, గత ప్రభుత్వ మాదిరి తాము ఎవరికి తాగడానికి డబ్బులు ఇవ్వలేదని కేవలం భోజనాలు, మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు మాత్రమే అందించామని అయినా ప్రజల అధిక సంఖ్యలో సభకు తరలివచ్చారన్నారు.

ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో సక్సెస్ అయినందుకు మంత్రి కేశవ్ కు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో, మహిళ సంఘాలకు రుణాలు ఇవ్వకుండా అడ్డుకుంటామని భయపెట్టి బహిరంగ సభలకు తరలించే వారిని, తాము అలాంటి తప్పిదాన్ని చేయలేదని స్వచ్ఛందంగా సూపర్ సిక్స్ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు తిప్పేస్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనేకల్ లో కుండపోతగా వర్షాలు

## వరద నీటిలో మునిగిన పంట పొలాలు

## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు... అప్రమత్తం చేసిన అధికారులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలోను చుట్టూ ఉన్న గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున భారీవ ర్షానికి టమోటా, వేరుశనగ, అరటి తోటలు వరి పంటలు నీట మునిగాయి. కుండపోత వర్షానికి వాగులు వంకలు అన్ని పొంగిపొర్లుతున్నాయి. మండలం లో అన్నిచోట్ల వర్షపాతం వల్ల పంటలు వరదనీటితో మునిగాయి. మండలంలో వివిధ గ్రామాలలో వర్షాలు కురవడంతో మాల్యం గ్రామం వద్ద వేదవతి హగరి ఉగ్రరూపం దాల్చింది. దీనితో కనేకల్ నుండి మాల్యం వెళ్లే వేదవతి హగిరి నది వరద నీటితో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. హగిరికి బారి వరద నీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు కొన్ని వందల ఎకరాల్లో వరి వేరుశనగ పలు రకాలు పంటలు నీట మునిగాయి. నాగేపల్లి, గరుడ చెడు, తుమ్మునూరు పలు గ్రామంలో ఇసుక దిబ్బలో సాగుచేసిన, వేరుశనగ పంటలు అలాగే కనేకల్ క్రాసింగ్ లో అరటి తోటలో వర్షం కారణంగా వరద నీటితో చెట్లని పూర్తిగా నీట మునిగాయి. సుమారు వివిధ పంటలు సాగు చేసిన పంటలు వరద నీటిపాలైంది. ప్రతి సంవత్సరం పంటల సాగు చేసే సమయానికి ఇలా భారీ వర్షాల వల్ల నష్టపోతున్నామని ఈసారి కూడా నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు, రైతులు బాధతో కూటమి ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని పంటల బాధిత రైతులు కోరుతున్నారు.



# పాస్ పోర్ట్ పోయింది

రెడ్డిపోగు స్వప్న D/O R. మనోరాజు H.NO: 9/396 గుల్జార్ పేట్ అనంతపూర్. పాస్‌పోర్ట్ నెం: W3593244 గుల్జార్ పేట్ దగ్గర నా ఇండియన్ పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నాను, ఎవరికైనా తెలిస్తే దయచేసి ఈ నెం: 8555045332 కు కాల్ చేయండి లేదా అనంతపురం సమీపంలోని రెండు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయండి.



**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 203 to 208//Geneal Funds/ 2025-26/TO |
| 2. | Scope of Work | Engaging of Tractors and Providing CC Drain and roads in Anantapuram Municipal Corporation |
| 3. | Number of works | **6 Nos** |
| 4. | Estimate Cost Ranging | **Rs. 4.20 to 9.50 Lakhs** |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https:// tender.apeprocurement.gov.in

**Commissioner**
**Municipal Corporation**
**ANANTAPURAMU.**



## స్వామివారి హుండీ లెక్కింపు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పురాతన క్షేత్రమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో గురువారంఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. నవంబర్ 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు శాశ్వత హుండీ లెక్కింపు రూ. 8,75,824 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ తనిఖీ అధికారి ఎం. వన్నూరు స్వామి, దామోదర్ దాస్, శేషపణి, రంగయ్య, ఆలయ అర్చకులు మరియు శ్రీవారి సేవకులు, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి..




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పలుచోట్ల భారీ వర్షపు నీరు చేరుకుంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా త్వరగా పరిష్కరించాలని సంబంధిత విభాగాలను అప్రమత్తం చేశారు. అలాగే అదనంగా శానిటరీ స్టాఫ్ నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేసే పరిశుభ్రతను కొనసాగించిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాల దృశ్య ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు, కాలవ శ్రీనివాస్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభకు అనంతపురం, పుట్టపర్తి ఉమ్మడి జిల్లాల ప్రజలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, బుచ్చయ్య చౌదరి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎంపీలు బీకే పార్థసారథి, అంబిక లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాల నుండి ప్రజలు, కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా వచ్చారని సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి వీరు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా ప్రజలకు ప్రతి హామీని నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని వారు పేర్కొన్నారు.






పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయం ఫైల్ ఫోటో..

# అవినీతి ఆరోపణల్లో వన్ స్టాప్ కేంద్రం!?

### ఓ దళిత ఉద్యోగిపై వివక్ష, సమాచార చట్టానికి తూట్లు

- బలమైన ఆధారాలు లేకున్నా అత్యాచార కేసు నమోదు పై సర్వత్రా విమర్శలు
- ఆ మహిళ ఉద్యోగిని గత చరిత్ర పరిశీలించకుండా ఏకపక్షంగా పోలీసుల వ్యవహారమా?
- వన్ సైడ్ ధోరణితో కౌన్సిలింగ్ అత్యాచార కేసుగా తారుమారు
- జిల్లా ఎస్పీ, కలెక్టర్ చొరవచూపాలంటున్న బాధితుడి కుటుంబ కన్నీటి విన్నపాలు




వన్ స్టాప్ సెంటర్ కార్యాలయం ఫైల్ ఫోటో


**సత్య సాయి జిల్లా పుట్టపర్తి లోని మహిళా శిశు సంక్షేమ శాఖ వన్ స్టాప్ కేంద్రంలో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకరికి మోదం మరొకరికి ఖేదం అన్నట్టుగా అక్కడి కొందరు అధికారుల వ్యవహార శైలి తయారైందన్న బహిరంగ విమర్శలు తారాస్థాయికి చేరుతున్నాయి. వన్ స్టాప్ కేంద్రంలో నిర్వహించే కౌన్సిలింగ్ కు సంబంధించిన సమాచారం గోప్యత అని చెబుతూనే అక్కడి కొందరు కాసులకు కక్కుర్తి పడి మరి సమాచారం ఒకరికి ఇస్తూ మరొకరికి ఇవ్వకుండా లీకులు చేస్తున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అత్యంత విశ్వసనీయా బాధిత కుటుంబ వర్గాలు అందించిన సమాచారం మేరకు మచ్చుకు ఒకటి పరిశీలిస్తే...**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:**

గత మార్చి 4న పుట్టపర్తిలోని వన్ స్టాప్ కేంద్రంలో గుంతకల్లు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీరుగా పనిచేస్తున్న నీలం హరికృష్ణ. హిందూపురం మున్సిపాల్టీలో వార్డు సచివాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగినికి ప్రేమ వ్యవహారానికి సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించారని తెలిసింది. ఈ కౌన్సెలింగ్‌లో పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరమణ, వన్ స్టాప్ సెంటర్ పొరుగు సేవల న్యాయవాది బిందు, సిబ్బంది, ఏఈ తరుపున పలువురు పాల్గొన్నారు అని తెలిసింది. ఇద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కౌన్సెలింగ్లో అమ్మాయి వ్యవహారశైలి, ఆమె బంధువుల ఉన్నత కుల బెదిరింపులు నచ్చకనే ఏఈ పెళ్లి చేసుకోవడానికి నిరాకరించారనీ సమాచారం. ఈ విషయాన్ని రాత పూర్వకంగా ఇద్దరితో రాయించుకున్నారని ఓ బాధిత కుటుంబ సభ్యులు అంటున్నారు. అయితే ఉద్యోగి దళిత సామాజిక వర్గం, మహిళా ఉద్యోగి ఉన్నత సామాజిక వర్గం కావడంతో ఇద్దరి అభిప్రాయాలు భిన్నంగా ఉన్నందున పెళ్లికి ససేమిరా అంగీకరించలేదనీ అయితే ఇది జీర్ణించుకోలేని మహిళా ఉద్యోగిని ఏకంగా కేసు నమోదు చేసేలా సరైన ఆధారాలు లేకున్నప్పటికీ పోలీసులు, వన్ స్టాప్ కేంద్రం సిబ్బంది చేత ఆమెకు అనుకూలంగా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయించినట్లు సమాచారం. ఇక్కడ మరో విషయం ఏమిటంటే ఈ కేసులో మహిళా ఉద్యోగిని చెప్పింది ఒకటైతే పోలీసులు ఏకంగా అత్యాచార కేసు కింద సెక్షన్లు నమోదు చేశారనీ బాధితుని కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. ఇదే కాకుండా కౌన్సిలింగ్లో రాయించుకున్న పత్రాన్ని గోప్యంగా ఉంచకుండా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది డబ్బులకు లొంగి బహిర్గతం చేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మహిళా ఉద్యోగిని రాయించిన పత్రాన్ని మాత్రం పోలీసులకు ఇచ్చామని సెంటర్ సిబ్బంది తెలుపుతూ ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమాచారాన్ని బాధితుని కుటుంబ సభ్యులు ఆర్టీఐ చట్టం కింద సమాచారం కోరితే ఇది గోప్యమని, ఎవ్వరికీ ఇచ్చేది లేదని తెగేసి చెబుతున్నారని కూడా తెలిసింది. ఇదే విషయంపై కొందరు మీడియా ప్రతినిధులు ఐసీడీఎస్ అధికారులను ప్రశ్నించగా ఆ సమాచారమంతా పుట్టపర్తి మహిళా డీఎస్పీకి అప్పజెప్పామని చెబుతూనే ఇరువురు రాయించిన పత్రాలు కార్యాలయంలో లేకుండా డి.ఎస్.పి కి ఇవ్వడాన్ని బాధిత కుటుంబ సభ్యులు తప్పుబట్టారు. దీనిపై కలెక్టర్, ఎస్పీలు జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరపాలని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటితో విన్నవిస్తున్నారు.




గోప్యంగా ఉంచాల్సిన కౌన్సిలింగ్ సమాచారం ఇలా బయటకు



సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరిన దళిత ఉద్యోగి..

## సీఎం సహాయనిధి.. ఆపన్నులకు పెన్నిధి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** సీఎం సహాయనిది అపన్నులకు పెన్నిధి అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని తన కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులను గురువారం అందజేశారు. వివిధ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న తాడిపత్రి పట్టణం మరియు పలు గ్రామాలకు చెందిన45 మంది లబ్ధిదారులకు,సీఎం సహాయని ద్వారా మంజూరైన రూ.33,88,030 చెక్కులను ఎమ్మెల్యేజేసీ అందజేశారు.



## ఆటోమేషన్ ద్వారా మానవ తప్పిదాలను తగ్గించవచ్చు

### - ఎస్వీ కళాశాల వైస్ చైర్మన్ సీ. చక్రధర్ రెడ్డి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మన చుట్టూ ఉన్న పరికరాలు లైట్లు, ఫ్యాన్లు, కార్లు, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య పరికరాలు మొదలైన వాటిని ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేసి, డేటాను పంపడం ద్వారా శ్రమ, మానవ తప్పిదాలను తగ్గించవచ్చని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి తెలిపారు.కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కర్ణాటకకు చెందిన ఆర్ లాజిక్ టెక్నాలజీస్ సహకారంతో మూడురోజుల ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వర్క్‌షాప్ ముగింపు సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ సెన్సర్లు, యాక్చుయేటర్లు, మైక్రోకంట్రోలర్లు, కమ్యూనికేషన్ మాడ్యూల్స్ మరియు డేటా ప్రాసెసింగ్ కలిపిన టెక్నాలజీతో ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్‌ని కలిపి స్మార్ట్ సిస్టమ్స్‌ను ఉపయోగించి వాతావరణంలోని ఉష్ణోగ్రత, తేమ, కాంతి,పరికరాలను ఆటోమేటిక్‌గా ఆన్/ఆఫ్ చేయడం, అలర్ట్‌లు పంపించవచ్చునని తెలిపారు. ముఖ్య అతిథిగా ఆర్ లాజిక్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు బి. హెచ్. రాకేష్ హాజరై విద్యార్థులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పరికరాలు, స్మార్ట్ అప్లికేషన్లు, రియల్-టైమ్ అప్లికేషన్ల కోసం ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ స్కిల్స్,క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం,ఎలక్ట్రానిక్ కంపోనెంట్స్ (సెన్సర్లు, యాక్చుయేటర్లు, మైక్రోకంట్రోలర్లు) వంటి అంశాలపై విద్యార్థులకు సిద్ధాంతపరమైన,ప్రాక్టికల్ హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీస్ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఎ.వి.ప్రసాద్,ఏవో శ్రీనాథ్,ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి శ్రీ కె. జగదీష్,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా వాడకండి

### - రైతుల అవగాహన కార్యక్రమంలో వ్యవసాయాధికారుల సూచన



రాయదుర్గం, మేజర్ న్యూస్: మోతాదుకు మించి పంటలకు యూరియా వాడడం వల్ల ఒకవైపు నేలకు, మరోవైపు పంటకు అనర్థకం ఏర్పడుతుందని జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పథక సంచాలకులు బి.పద్మలత, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి లక్ష్మీ నరసింహులు, రుమానా బేగం అన్నారు. మండలంలోని ఆవులదట్ల, రేకులకుంట గ్రామాల్లో గురువారం రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహమ్మద్ బాష, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డిని కలిసిన ఇంచార్జి ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్:హైదరాబాద్ మహానగరం లోని జూబ్లీహిల్స్ ఎంపీ మిథున్ రెడ్డి నివాసం వద్ద గురువారం జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజక వర్గం ఇంచార్జి ఈరలక్కప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి కి వారు పుష్ప గుచ్చం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డంపింగ్ యార్డులోని చెత్తను రీసైక్లింగ్ యంత్రాల పరిశీలన

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో పరిగి రోడ్డు నందు ఉన్న డంపింగ్ యార్డ్ ను మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న చెత్త అంతా డంపింగ్ యార్డులో 49 టన్నుల చెత్తను సేకరించడం జరిగిందన్నారు. అందులో తడి చెత్త, పొడి చెత్త, ఇనుము మరియు విద్యుత్ సంబంధించి వస్తువులను వివిధ రకాలుగా వేరు చేసిన చెత్తను, చెత్త శుద్ధి యంత్రాల ద్వారా చెత్తను ఇప్పటి వరకు 23 టన్నుల చెత్తను రీసైకిలింగ్ చేసి ఎరువుగా తయారు చేస్తారని తెలియజేశారు. సదరు కాంట్రాక్టర్ తో ఇప్పటి వరకు పనులు బాగా చేస్తున్నారని, ఇక ముందు పనులన్నీ పారదర్శకంగా చేయాలని సూచించారు. అదేవిధంగా పుర ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త ట్రాక్టర్ కి అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, టీడీపీ నాయకులు చంద్ర మోహన్ యాదవ్, హరీశ్ కుమార్, ఎమ్.ఈ. దస్తగిరి, ఏ.ఈ. జనార్ధన్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో అన్ని చెరువులలో నీరు నింపేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో ఉన్న చెరువులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ చిన్న నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో 15 చెరువులు పూర్తి నీటి సామర్థ్యంతో ఉన్నాయన్నారు.75% సామర్థ్యంతో 17 చెరువులు ఉన్నాయని, 50 శాతం సామర్థ్యంతో 55 చెరువులు ఉన్నాయన్నారు. జిల్లాలో 284 చెరువుల్లో ఒక మోస్తారుగా నీరు ఉందన్నారు. జిల్లాలో మొత్తం 371 చెరువుల్లో నీరు ఉందని తెలిపారు. జిల్లాలో 1186 చెరువుల్లోని 815 చెరువుల్లో నీరు లేవన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి నుండి నీరును మరిన్ని చెరువులకు నింపడానికి హంద్రీనీవా సుజల స్రవంతి అధికారులను ఆదేశించారు. భూగర్భ జల వనరుల శాఖ పై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఈఈలు గురుమూర్తి, సురేందర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి విజయేంద్ర ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డిడి రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకనే సంబరాలా?

### - నగర అభివృద్ధి నిధుల మంజూరులో ఎమ్మెల్యే దగ్గుపాటి వైఫల్యం - నగర మేయర్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేదాదిన్నర పాలనలో హామీలు అమలు చేయకనే సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అంటూ సంబరాలు చేసుకున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అరకొరగా అమలు చేసి సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అంటూ అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారని విమర్శించారు..నిరుద్యోగ భృతి ఏమైందని,ఆడబిడ్డల నిధి ఏమైందని,20 లక్షల ఉద్యోగాల.కల్పన ఏమైందని,50 ఏళ్లకే పింఛన్ లు ఏమైనాయని ఆయన ప్రశ్నించారు. ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ లు అన్నా ఎవరికి ఇస్తున్నారో కూడా తెలియడం లేదన్నారు. ఉచిత బస్ ప్రయాణంలో సైతం అనేక ఆంక్షలు విధించి అరకొర బస్సులలో మాత్రమే మహిళలకు అవకాశం కల్పిస్తూ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. పింఛన్లు పెంచామని ప్రచారం చేసుకుంటూనే మరోవైపు అనర్హత పేరిట భారీగా పింఛన్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. కూటమి నేతలు ఏమి చేయకనే అన్ని చేశామని చెప్పుకుంటున్నారని, వైసీపీ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినా చేసిన వాటిని కూడా చెప్పుకోలేక పోయామని పేర్కొన్నారు. అనంతపురం నగరంలో సైతం నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సైతం ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణం,అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వంటివి ఎన్నో అభిరుద్ధి పనులు చేపట్టినా చెప్పుకోవడంలో విఫలమైనా మని,అయితే 15 నెలల పాలనలో నగరంలో ఎలాంటి అభిరుద్ధి చేయకనే చేసినట్లు చెప్పుకోవడంలో సక్సెస్ అయ్యారని విమర్శించారు. అదే విధంగా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రోటాక్షన్ వాల్ నిర్మాణంపై స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనేకసార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారని, నిన్నటి సమావేశంలో వాటి మంజూరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటిస్తారని భావించినా వాటిని ప్రకటించు కోకపోవడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. సమావేశంలో కార్పొరేటర్ శ్రీనివాసులు, నాయకులు చింతకుంట మధు,రామచంద్ర పాల్గొన్నారు.

## ఆత్మహత్యలతో యువత బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దు

### - ఎస్వి కళాశాలలో నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** చిన్న చిన్న విషయాలకే... ఆవేశాలకు లోనై యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని.... ఆత్మహత్యలతో బంగారం లాంటి జీవితాలను కోల్పోవాల్సి వస్తుందని కొత్తలు విద్యార్థులకు సూచించారు. నిగమా ఫౌండేషన్, మై భారత్ అనంతపురం, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ , కే హేచ్ మైండ్ కేర్ హాస్పిటల్,ఎస్.వి డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్. వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గురువారం ప్రపంచ ఆత్మహత్యల దినోత్సవం పురస్కరించుకొని యువత క్విజ్ మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్య కలశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. ఆంజనేయ వరప్రసాద్, మానసిక వైద్య నిపుణులు డా. గురుగు బాలాజీ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి జీవన్ కుమార్, కే. జయ మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద బాబు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువత ఆత్మహత్యలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి చిన్న విషయానికి యువత బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకుంటారని పేర్కొన్నారు. యువత ప్రేమ విఫలమైంది అనో, పరీక్ష ఫెయిల్ అయ్యాను అని, చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకో రాదు అని పేర్కొన్నారు. మానవ జన్మ అనేది ఎన్నో జన్మల పుణ్యం. జీవితంలో జరిగే చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలను చేసుకోరాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ పై ప్రతిజ్ఞ చేశారు. అలాగే క్విజ్ మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన యువతకు కేంద్ర ప్రభుత్వం చే జారి చేసిన ప్రశంసా పత్రాలను, జ్ఞాపిక అందించారు. పాల్గొన్న యువతకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ నాయక్, కృతిక, గోపి, మల్లీశ్వరి, ,షర్మిల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యువకులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎసి ఎంపీడీవోగా పోలప్ప బాధ్యతలు స్వీకరణ



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల మండలం ఎఫ్ఎసి ఎంపీడీవో గా పోలప్ప గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కదిరి మండలం ఎంపీడీవో గా పని చేస్తూ.. తలుపుల మండలం ఎఫ్ఎసి ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ నియమిం చడంతో బాధ్యతలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో గా పనిచేస్తున్న నసీమా దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో వారి స్థానంలో బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఎంపీడీవో పూలప్ప తెలిపారు. మండలం లోని ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బెదిరింపులు, తరలింపులు వైసీపీ నాయకులకు తెలిసిన విద్య

-మాపై నమ్మకం, విశ్వాసం, కృతజ్ఞతతో జనం తరలివచ్చారు
-సూపర్ సిక్స్ సభ సక్సెస్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత
-వైసీపీ నాయకుల ప్రచారంపై మండిపడ్డ ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రజల్ని బెదిరించడం.. భయపెట్టి సభలకు తరలించుకోవడం వైసీపీ నాయకులకు తెలిసిన విద్య అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆమె టీడీపీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ సభ విజయవంతం గురించి మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజుల పాటు శ్రమించి.. ఈ సభను విజయవంతం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం తరలిరావడంతో మా పార్టీలో కూడా ఒక ఆనందం కనిపిస్తోందన్నారు. సభలో పరిటాల శ్రీరామ్ చొరవతో లక్షన్నర మందికి బిస్కెట్లు, పండ్లు, వాటర్ బాటిల్ అందజేయడాన్ని ఆమె అభినందించారు. సుమారు 3లక్షల మందికి పైగా జనం సభకు వచ్చి తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు పలికారన్నారు. సభ ఇంత సక్సెస్ అయితే గ్రామాల్లో బెదిరించి సభలకు తరలించారని వైసీపీ నాయకులు గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో మీ సిద్ధం సభలకు జనాన్ని ఏ విధంగా తరలించారో ప్రజలందరికీ తెలుసునన్నారు. ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో ఈ సభకు వచ్చి.. తమ సంతోషాన్ని పంచుకున్నారన్నారు. అత్యంత కీలకమైన పేరూరు, బీటీపీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలోనే చేపడుతామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇది జిల్లా రైతులకు చాలా సంతోషం కలిగించే అంశం అన్నారు. మరోసారి చంద్రబాబు గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడు లను బావిలో దూకమంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బావిలో దూకాల్సింది వారు కాదని.. నువ్వు దూకితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ఏపీ దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా రాళ్లపల్లి షరీఫ్

- అభినందనలు తెలిపిన టీడిపి శ్రేణులు



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దూదేకుల/నూర్ భాషా కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ధర్మవరం పట్టణం ఒకటో వార్డు చెందిన రాళ్లపల్లి షరీఫ్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాళ్లపల్లి షరీఫ్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. ధర్మవరం మున్సిపాలిటీ లోని ఐదు వార్డులకు టిడిపి తరఫున ఇన్చార్జి బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్న షరీఫ్ కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అత్యంత ప్రాధాన్యమైన దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం చేయడం పట్ల పలువు రు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీగా ఆయన గృహానికి చేరుకొని బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. 33 వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు మార్కెట్ రహీం, మహబూబ్బాషా, రవూఫ్, దాదు, శివానగర్ కు చెందిన గంగారపు రవి, ధనుంజయ నాయుడు రాజ్ కుమార్ నాయుడు, దస్తగిరి వేర్వేరుగా కలిసి అభినందనలు తెలిపారు. బొకేతో పాటు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్ టిడిపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి కి రావడానికి స్థానిక టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## వర్షపు నీటితో నిండిన రైల్వే అండర్ బ్రిడ్జి

- ప్రజలు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన వైనం
-పరిటాల ఆదేశాలతో స్పందించిన 40వ వార్డు టిడిపి ఇన్చార్జ్ అశోక్



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని 40 వ వార్డ్ సమీపం లోని రైల్వే అండర్ బ్రిడ్జి క్రింది భాగంలో గురువారం తెల్లవారు జామున కురిసిన వర్షా నికి నీటి కుంట ను తలపిస్తోంది. గొల్లపల్లి నుంచి ధర్మవరం కు వచ్చే ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు మరియు గుట్ట కింద పల్లి, తారక రామాపురం నుంచి బాయ్స్ టౌన్ స్కూలుకు వెళ్లే విద్యార్థులకు కొంత అసౌకర్యానికి గురయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న 40 వ వార్డ్ ఇంచార్జ్ అశోక్ ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు అండర్ బ్రిడ్జి క్రింది భాగంలో ఉన్న నీటిని మోటార్లతో తొలగించారు. ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి నీటిని తొలగించినందుకు టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, అశోక్ కి వార్డ్ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, బడన్నపల్లి, గొల్లపల్లి ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సంకల్ప అవగాహన సదస్సు



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల%శీ% లోని కేజీబీవీ పాఠశాలలో జిల్లాఐసిడిఎస్ పిడిఆదేశాల మేరకు ఉరవకొండ డిఎం శ్రీదేవి ఆధ్వర్యంలో సంకల్ప ప్రోగ్రాంలో భాగంగ గురువారం కేజీబీవీ పాఠశాల యందు సంకల్ప అవగాహనసదస్సును ఏర్పాటు చేయడంజరిగింది. ఇందులో భాగంగా బాల్య వివాహాల గురించి, వీటివల్ల కలిగే అనర్థాల గురించి, అలాగే పోక్సోచట్టంగురించి, పిల్లల హక్కుల గురించి, పౌష్టికాహారం, పరిశుభ్రత అలాగే స్కిల్ డెవలప్మెంట్, ఆరోగ్యము పోషణ, విద్య యువతి అభివృద్ధి గురించిన అంశాల పట్ల అవగాహన విద్యార్థులకు తెలియజేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్,ఎ సి డి పి ఓ ఎల్లమ్మ, జిల్లా బాలల పరిరక్షణ సమితి కౌన్సిలర్ జే సంధ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, అలాగే కేజీబీవీ ఎస్ ఓ ఉమాదేవి , అంగన్వాడీ కార్యకర్త, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## సాఫ్ట్ బాల్ పోటీలలో ఎంపికైన కుంటిమద్ది విద్యార్థులు



**రామగిరి మేజర్ న్యూస్:** అనంతపురంలోని ఆర్డిటి స్టేడియం లో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు రామగిరి మండలంలోని కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో కుంటిమద్ది పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఇ .మోక్షిత, ఇ. తులసి మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన తపద్మనాభులు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 26వ తేదీ నుంచి విశాఖ పట్నంలో జరుగుతాయని వారు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఓబులేసును పాఠశాల బృందం పాఠశాల కమిటీ చైర్మన్ జగన్నాథం, పాఠశాల కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు



**చెన్నె కొత్తపల్లి మేజర్ న్యూస్** మండలంలోని ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వారికి మందులను అందజేసి తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం సికేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో 70 మంది గర్భిణీ స్త్రీలకు,ఆసుపత్రి వైద్య సిబ్బందికి పౌష్టికాహారం అందజేశారు.

## బాల్యవివాహాలు అరికట్టడం సామాజిక బాధ్యత

మండల విద్యాశాఖ అధికారి సి ఎర్రిస్వామి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు నేరమని, ఆడపిల్లలకు చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేయడంతో వారి పట్ల అవి ఎన్నో అవరోధాలు, అనర్థాలకు దారి తీస్తాయని, బాల్య వివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని మండల విద్యాశాఖ అధికారి సి ఎర్రిస్వామి, ఎస్ ఓ ధనలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియా, హసీనా తెలిపారు. గురువారం ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బివిఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో తట్రకల్లు కస్తూరిబా బాలికల విద్యాలయంలో సంకల్ప అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ సి ఎర్రిస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బాలికలు భవిష్యత్తును నిర్దేశించుకుని చదువుపై దృష్టి పెడితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. ఎస్ ఓ ధనలక్ష్మి, సూపర్వైజర్ రబియా మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టుక పట్ల కొందరు తల్లిదండ్రులు వివక్ష చూపిస్తున్నారని అలాంటి ధోరణి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది రమాదేవి, మహిళా పోలీస్ వనిత, అంగన్వాడీ నిర్వాహకులు ఉమాదేవి, మాణిక్యమ్మ, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు, బాలికలు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో ఎదగాలి

- సిడిపిఓ పద్మావతి



**కంబదూర్, మేజర్ న్యూస్ :** బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి రూప అధ్యక్షతన భేటీబచావో బేటిపడావో కార్యక్రమం ఏర్పాటు చేశారు. పదిరోజుల పాటు బాలికలకు బేటీబచావో బేటీపడావో కార్యక్రమం ద్వారా పలు రకాల అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. అందులో భాగంగా గురువారం కంబదూరు కేజీబీవీ లో జరిగిన కార్యక్రమంలో కంబదూరు ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, తహసిల్దార్ బాలకిషన్, ఏఎస్ఐ ఓబులపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు తీసుకోవలసిన ఆరోగ్య సలహాలు, వారు రక్షణ కోసం కావలసిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తేజ, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డిని కలిసిన ఉషశ్రీ చరణ్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ మరియు ఇతర వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసం లో కలసి ఆయన యోగ క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజా సమస్య పై పోరాడాలని అయన వారికీ సూచించారు. ఈ సందర్భంగా రాజ్యం పేట పార్లమెంట్ సభ్యులు మిథిన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, గోరంట్ల జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్ ఇతర నాయకులు కలవడం జరిగింది.

## బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన



అగళి మేజర్ న్యూస్ : స్థానిక మోడల్ స్కూల్ 9,10, 11, 12వ తరగతి లో ఒకేషనల్ కోర్స్ లు బ్యూటీ అండ్ వెల్నెస్ ఐటీ చదువుతున్న విద్యార్థులను ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా బ్యూటీ పార్లర్లకు కర్ణాటక బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ల కు విద్యార్థులను తీసుకెళ్లి బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఒకేషనల్ కోర్స్ బ్యూటీ అండ్ వెల్నెస్ ఉపాధ్యాయురాలు ఆర్. నాగరత్నమ్మ ,ఐటీ ఉపాధ్యాయుడు చంద్రబాబు నాయుడు లు తెలిపారు. ఈ సందర్భంగా స్కూళ్లలో భయంతో గా నేర్చుకున్న విద్యా ర్థులు ప్రాక్టికల్ గా వర్క్ గురించి బ్యూటీ పార్లర్ లో, బ్యాంక్ ల లో లావాదేవీలు ను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్ ద్వారా విద్యార్థులకు ట్రైనింగ్ ఎర్నేరియన్స్ నాలెడ్జ్ పెంపొందించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఒకేషనల్ కోర్స్ బ్యూటీ అండ్ వెల్నెస్ ఆర్. నాగరత్నమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్: వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర కార్యదర్శి తాలూకా లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం స్థానిక పట్టణంలోని గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి కి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల కన్వీనర్ యంజెరే గౌడ్, మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, పంచాయతీ అధ్యక్షులు వైసి బాలకృష్ణారెడ్డి, మడకశిర టౌన్ జనరల్ సెక్రెటరీ రెడ్డి మొబైల్ బాలు రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అక్కంపల్లి నాగభూషణ్ రెడ్డి, మెలవాయి సర్పంచ్ రంగనాథ్, మనూర్ సర్పంచ్ తిమ్మారెడ్డి, ఆమిదాల గొంది సర్పంచ్ అంజన మూర్తి,సీనియర్ నాయకులు లాయర్ అశ్వత్ నారాయణ, జిల్లేడు గుంట మంజునాథ్ నాగభూషణ్ రెడ్డి,టీడీపల్లి రంగనాథ్, జబ్బర్ మంజు, హరే సముద్రం లక్ష్మీనారాయణ,గుండుమల నాగేష్, మడకశిర టౌన్ ధను, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్‌కు సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు, బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తికి ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ గా నియమిం చింది. గురువారం హిందూపురం కు చెందిన వాల్మీకి సంఘం నాయకులు కదిరి పట్టణంలో ఏపీ స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ గ బంగారు కృష్ణమూర్తి స్వగృహం నందు కలిసి దృశ్యాలువలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి శుభా కాంక్షలు తెలియ జేశారు. వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ జాతి కోసం శ్రమిస్తున్న బంగారు కృష్ణమూర్తి ఇంకా ఇలాంటి మరె న్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ వెంకటర మణప్ప, సూర్య నారాయణ, ట్రెజరీ లోకేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సునీల్, వాల్మీకి ఉద్యమ కారులు, ఆర్ వి ఎస్ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మేకల శివ ప్రసాద్,రాయలసీమ జిల్లాల అధ్యక్షులు ముద్దల చిన్న నరసింహులు,బాబు, జిల్లా ప్రధాని కార్యదర్శి తదితరులు పాల్గొన్నా రు.

## ప్రజలు ఛీ కొట్టిన జగన్ బుద్ది మార లేదు

### – టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్



కదిరి, మేజర్ న్యూస్ : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ను రాష్ట్ర ప్రజలు చీ కొట్టినా కూడా జగన్ కు బుద్ధి మారలేదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ విమర్శించారు. ఆయ న మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన రాష్ట్ర మంత్రి అచ్చెన్న లను జగన్ బావిలో దూకమని మాట్లాడటం చూస్తుం టే.. ఆయన కు ఇంకా బుద్ధి మారలేదని తెలుస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికలలో ప్రజలు జగన్ కు ప్రతిపక్ష హోదకూడా ఇవ్వకుండా పదకొండు ఎమ్మెల్యే సీట్లుకే పరిమితం చేశారు. ఎంతమంది ఎమ్మెల్యేలు వుంటే ప్రతిపక్ష హోద వస్తోందో లేదో తెలియని రాజకీయ మూరు?డు జగన్ అని అన్నాడు. అనంత పురం లో బుధవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నిర్వహించడం సంగతి తెలిసిందే.. ఈ సభకు లక్షలాది మంది ప్రజ లు హాజరై కూటమి ప్రభుత్వం కు సంఘీభావం తెలిపారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని జగన్ . టీడీపీ పైన ,ముఖ్య మంత్రి నారా చంద్రబాబుపైన , ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ పైన.వైసీపీ మీడియా సంస్థ ద్వారా అబద్ధా లు, పిచ్చి రాతలు రాసి ప్రజలు పక్కదోవ పట్టిస్తున్నారు. మీ అరాచకాలు మీ పార్టీ నాయకుల అరాచ కాలు భరించలేక రాష్ట్ర ప్రజలు నిన్ను నిజంగానే నీళ్ళు లేని బావి లో తోయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# పట్టు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### – పట్టు రైతులు రీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాం..

### – "నా పట్టు నా అభిమానం" కార్యక్రమంలో ఎంపీలు పార్థసారథి, అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, మేజర్ న్యూస్:**రాష్ట్రం లో పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణం లోని యాదవ కళ్యాణమంటపము వద్ద గురువారం పట్టు పరిశ్రమ శాఖ వారు ఏర్పాటుచేసిన నా పట్టు నా అభిమానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉత్తమ పట్టు రైతులను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్ట్ నెలలో మడకశిరకు వచ్చినప్పుడు పట్టు రైతుల సమస్యలను అదేవిధంగా పట్టు రీలర్ల ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వివరించామన్నారు.ఈనెల 18వ తేదీ నుంచి జరుగు అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి పట్టు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువెళతామని రైతులకు రీలర్లకు ఆయన సూచించారు. గత వైసిపి ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖను నిర్వీర్యం చేసి రైతులకు రీలర్లకు ప్రోత్సాహకం డబ్బులు ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు.వైసిపి ప్రభుత్వం వ్యవస్థను నిర్వీర్యం చేసినందున కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తూ పాలనపరంగా అభివృద్ధి పరంగా గాడిలో పెట్టడం జరుగుతోందన్నారు..పట్టు రైతులు అత్యాధునికమైన పద్ధతిలో మెళకువలు శాస్త్రవేత్తల ద్వారా నేర్చుకొని సాంకేతిక పద్ధతిలో తక్కువ ఖర్చులో పట్టు పంటను మేపాలని ఆయన రైతులకు సూచించారు. పూర్తిగా కేంద్ర ప్రభుత్వం10 లక్షల నిధులతో మల్బరీ షెడ్లను నిర్మించే విధంగా చూడాలని సెంట్రల్ సిల్క్ బోర్డ్ వారిని కోరడం జరిగిందన్నారు.రాష్ట్రంలో పట్టు రైతులు అత్యధికంగా మడకశిర, కుప్పం నియోజకవర్గాలలో ఉన్నారన్నారు. రైతులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు, ఒక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణకు ప్రత్యేక చట్టాలు

### – ఫోక్సో చట్టంపై అవగాహన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వేధింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా నిరోధించడానికి, బాలికలు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఫోక్సో చట్టాన్ని అమలు చేస్తోందని గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఫోక్సో అవగాహన కార్య క్రమంలో పట్టణ ఎస్సై ప్రసన్న తెలిపారు. సమాజంలో మహిళలు ధైర్యంగా స్వేచ్ఛగా జీవించడానికి, అన్యాయాలకు గురి అయిన వారికి రక్షణ కల్పించడానికి. వేధింపులు పాల్పడే వారిని కఠినంగా శిక్షించడానికి ఫోక్సో చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. అన్యాయాలకు విధింపులకు గురి అయిన వారు ఫోక్సో చట్టం ద్వారా పోలీసులను ఆశ్రయించిన వారికి రక్షణ, న్యాయం లభిస్తుందని, బాల్య వివాహాలకు పాల్పడిన వేధింపులకు గురిచేసిన అట్టి వారిపై ఈ చట్టం మేరకు కఠినంగా శిక్షించడం జరుగుతుందని ప్రసన్న తెలిపారు. బాలికలు సమయాన్ని వృధా చేయక క్రమశిక్షణతో వెలుగుతూ,చెడు దారి పట్టకుండా ప్రభుత్వం, తల్లిదండ్రులు అందిస్తున్న సహాయ సహకారాలతో ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడిన ధైర్యంగా ఎదుర్కొని తమ పెద్దలకు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎంఈఓ లు వెంకటా చలపతి, రమణప్పలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ శివ లత, మేఘన, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ, సచివాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు అండగా నిలవాలి..

### – బిజెపి శ్రీనివాసరెడ్డి



పుట్లూరు,మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా వున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వ్యవసాయ పద్దతులను తెలపడంతో పాటు వ్యవసాయంలోని మెళుకువలు తెలియజేయాలని, ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న వాటిని మన దేశంలోనే పండించేలా రైతులను ప్రోత్సహించాలని శింగనమల నియోజకవర్గ బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి విన్నవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని వారికి కావాల్సిన సాగునీరు,పెట్టుబడి సాయం అందిస్తే మనదేశంలోనే అన్ని రకాల పంటలు పండించి చూపిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెన్నపూస బీమలింగేశ్వర రెడ్డి,రాము, ఆంజనేయస్వామి,వెంకట సుబ్బయ్య,వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు లోహిత్ కుమార్ ఎంపిక

లేపాక్షి, మేజర్ న్యూస్ : అనంతపురం లోని ఆర్డిటి స్టేడియంలో ఈనెల 9వ తేదీన జరిగిన సాఫ్ట్బాల్ లో ప్రతిభ కనబరిచి "రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్" చాంపియన్షిప్ పోటీ లకు కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న లోహిత్ కుమార్ ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ తెలియజేశారు. ఈనెల 26,27,28 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో లోహిత్ కుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. అక్కడ బాగా రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. లోహిత్ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు శిరీష దేవి, హితేంద్ర, శ్రీనివాసరావు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎస్పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్, బోర్డ్ రూమ్ ప్రారంభం..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్, బోర్డ్ రూమ్ ను జిల్లా ఎస్పీ రత్నం ప్రారంభించారు. గురువారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ రత్న మాట్లాడుతూ పబ్లిక్ -ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, టెక్నాలజీ పరంగా అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 345 మెట్రిక్ కెమెరాలు, 2700 సీసీ



కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని కదిరి, హిందూపురం, మడకశిర పట్టణాలలో ఇప్పటికే సబ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామని, పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం పట్టణాలలో త్వరలో సబ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలోని న్యామద్దలలో కల "ట్రక్ సులే"కంపెనీ సహకారంతో కమాండ్ కంట్రోల్ , బోర్డ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు భాగస్వామ్యంతో మరిన్ని సబ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా పుట్టపర్తిలో సీసీ కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తామన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విరివిగా స్వయం ఉపాధి రుణాలు

### – రాష్ట్రమాదిగ సంక్షేమ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాదిగ మహిళలు, యువత ఆర్థిక బలోపేతం కోసం విరివిరి రుణాల మంజూరు కోసం కృషి చేస్తానని రాష్ట్ర మాదిగ సంక్షేమ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం నగరంలోని పెన్నార్ భవన్‌లోని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీకార్పొరేషన్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ, ఎన్ని పని చేయడం లేదు, వాటికి కావాల్సిన పునరుద్ధరణ ఎలా చేయాలి అనేదానిపై షాపులను కూడా తనిఖీ చేస్తామన్నారు. 120 షాపులు ఉండగా, 110 షాపులు కూలిపోయే స్థితిలో, మరో 10 షాపులు శిథిలావస్థ స్థితిలో ఉన్నాయని, వాటికి కావలసిన పునరుద్ధరణ కోసం అవసరమైన నిధులు కూడా మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం హయాంలో 2019 నుంచి 2024 మధ్యకాలంలో ఎస్సీ కార్పొరేషన్ కు వచ్చిన నిధులన్నీ మూడు ముక్కలాట చేశారని, డైరెక్టర్లు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని, అసైన్ భూములను కూడా లాగేసుకొని వారిని రోడ్డు మీద పడేశారని, అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం



చేశారన్నారు.2014 నుంచి 2019 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో రూ.40 వేల కోట్లు మంజూరు చేసి సబ్ ప్లాన్ నిధులు ఇచ్చారని, గత ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు ఇచ్చి దారి మళ్ళించారన్నారు. సీఎం చంద్రబాబు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే రాష్ట్రానికి పదిన్నర లక్షల కోట్ల విలువైన పరిశ్రమల పెట్టుబడులు వచ్చాయని, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేశామని, పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉన్నతి పథకం కింద ఐదు లక్షల రూపాయల లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. ఎస్సీ యువత లబ్ధి పొందేందుకు సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్గా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదు

### – మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ
### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ , మానసిక వైద్యశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం హాజరయి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, గాలి లేని ప్రదేశం సమస్యలు లేని జీవితం ఉండదని, ప్రతి సమస్యకు సమాధానం ఉంటుందని, సమస్యను మన తోటి వారితో పంచుకున్నప్పుడు, లేదా మనమే ఒకటికి రెండుసార్లు ఆలోచించినప్పుడు ఆ సమస్యకు సమాధానం దొరుకుతుందని తెలిపారు. మార్కులు తక్కువ వచ్చాయని, ప్రేమలో మోసపోయామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆత్మహత్య చేసుకోకూడదని, ఆ సమస్యను అధిగమించే ప్రయత్నాన్ని ధైర్యంతో ముందడుగు వేయాలని తెలిపారు. ఒక మనిషి ఆత్మహత్య చేసుకోవడానికి సమాజంలో ఉన్న




వ్యక్తులు కూడా ఒక కారణమని, సమాజంలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి కూడా అతనికి బ్రతుకు మీద ఆశను కలిగించేలా మంచి సహకారాన్ని ఇవ్వకపోవడం వలన ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ మధు, డాక్టర్ శంకర్, సైకియాట్రి ప్రధాన విభాగాధిపతి డాక్టర్ శారద లు మాట్లాడుతూ ఒత్తిడికి గురు కావద్దని, ఒత్తిడిలో ఎలాంటి నిర్ణయాలు తొందరపడి తీసుకోవద్దని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఫిజియోథెరపీ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కళాశాలలు, నర్సింగ్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వ్యకృత్వ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు ప్రశంస పత్రము మెడల్స్‌ను అందించారు. నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రీ వైద్యులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ వరదరాజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, సీనియర్ డాక్టర్లు డాక్టర్ శాంతిరెడ్డి, డాక్టర్ సరళ, డాక్టర్ దుర్గ, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ ఆశాలత, డాక్టర్ పూర్ణ చంద్రశేఖర్, డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# పారదర్శకంగా యూరియా పంపిణీకి చర్యలు

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో పారదర్శకంగా యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో యూరియా పంపిణీపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకుండా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా పంపిణీలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సజావుగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎంత యూరియా ఉన్నది, వారానికి సరిపడా యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి యూరియా రెక్విరెమెంట్ ప్రతిపాదనలు చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ అధికారులు యూరియా వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందస్తు ఏర్పాట్లతో యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, జిల్లా సహకార అధికారి కృష్ణా నాయక్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, మార్క్ఫెడ్ డి ఎం గీత, పశుసంవర్ధక శాఖ అధికారి సుబదాస్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# సూపర్ -6 సూపర్ హిట్ కాదు..సూపర్ దగా

- ఆర్.టి.ఐ అధ్యక్షులు కిరణ్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ -6 సూపర్ హిట్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతపూర్ జిల్లాకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలందరూ, ఎంపీలందరూ హాజరయ్యారు. అనంతపూర్ జిల్లాకు వరప్రదాయం అయినటువంటి ఆర్డిటి సంస్థ మూసివేసే పరిస్థితి నెలకొంది. ఎఫ్ సి ఆర్ ఐ రెన్యువల్ గురించి సీఎం చంద్రబాబు నాయుడు ఒక్క మాటైనా మాట్లాడలేదు. డిప్యూటీ సీఎం కూడా ఎఫ్ సి ఆర్ ఐ రెన్యువల్ గురించి మాట్లాడలేదు. త్రిబుల్ ఇంజను సర్కారుకు ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువలు గుర్తుకు రాలేదా. మీకు పేదల ఆరోగ్యాల గురించి పట్టలేదా, మా కళ్యాణదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వకర్త డాక్టర్ తలారి రంగయ్య జూన్ లో ఆర్ డి టి పరిరక్షణ సమితి పేరుతో పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ వారంలో వస్తుంది అని అన్నారు. వారం అంటే మీ దృష్టిలో ఎన్ని రోజులు, అనంతపూర్ జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఒక్కరైనా ఆర్డిటి గురించి ప్రస్తావించలేదు. మీ నాయకుడి చేత ఒక ప్రకటనైన చేయించుకపోవడం చాలా బాధాకరం. మీకు పేదలపై కానీ, వారి ఆరోగ్యల పట్ల ఎందుకు ఇంత చులకన భావన?మాకు ఆరోగ్యాలు బాగా లేకుంటే అర్డిటి హాస్పిటల్ కి వెళ్తాం. అంతేకానీ మీలాగా కార్పొరేట్ హాస్పిటల్ వెళ్లే స్తోమత మాకు లేదు. అయ్యా మీ సూపర్ సిక్స్ లో ఒక్క సంక్షేమమైనా ప్రజలకు సరిగా అందిందా, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అన్నారు, మొదటి విడత అరుకోరా మందికి అందింది. రెండో విడత అయోమయంలో ఉంది. మూడో విడత ఇంతవరకు ఊసే లేదు. ఉచిత బస్సు ప్రయాణంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ఐదు మండలాలకు గాను ఒకటో రెండో బస్సులు ఉచితం. ఇది మీరిస్తున్న సూపర్ సిక్స్-6 అన్నదాత సుఖీభవ అన్నారు. హౌస్ హోల్డ్ డేటా ఆధారంగా చాలామంది రైతులకు అన్నదాత సుఖీభవ పడలేదు. ఇదేనా మీ సక్సెస్ ప్రోగ్రాం, ఆడబిడ్డ నిధి ఎక్కడ, ఒక్క ప్రభుత్వ ఉద్యోగం అయినా ఇచ్చారా సీఎం, మా అనంతపురం జిల్లాకు మీరు అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఒక్క రూపాయి నా ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్స్ ఇచ్చారా అని అడుగుతున్నా, దేశంలో ఎక్కడా లేనివిధంగా మా జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి దాని ప్రకారం సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం. పేదలకు వైద్య విద్య అందించాలని మా జగనన్న మా ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలు తీసుకొచ్చినం. కానీ ఇప్పుడు మీరు పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్య విద్యం దూరం చేస్తున్నది వాస్తవమా కాదా అని అడుగుతున్నా. ప్రభుత్వ ఉద్యోగాలకు ఒక డీఏ, ఐఆర్ అయినా ఇచ్చారా, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి మీరు విజయోత్సవ సభ నిర్వహిస్తారా, మా కళ్యాణదుర్గం 114 చెరువులకు నీరు ఎప్పుడు వస్తాయి, 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పంకు నీళ్లు తీసుకునిపోయే ఉన్న శ్రద్ధ 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మా కళ్యాణదుర్గం, రాయదుర్గం గుర్తుకు రాలేదా. కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం పడిగాబులు కాస్తున్నారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగనన్న ప్రభుత్వంలో రైతులు ఏ ఒక్కరోజైనా యూరియా కోసం పడిగాపులు కాసిన సందర్భాలు లేవు రైతుల పక్షాన పేదల పక్షాన అండగా ఉండే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అని కళ్యాణదుర్గం నియోజకవర్గ ఆర్.టి.ఐ అధ్యక్షులు కంబదూర్ కిరణ్ తెలియజేశారు.

# ఉపాధ్యాయ సమస్యలపై వారం రోజులు నిరసన - ఏపీటీఎఫ్



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం ఉపాధ్యాయ సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరములు కావస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారం కోసం ఏమాత్రం పట్టించుకోకుండా పూర్తిగా అలసత్వం వహిస్తున్న వహిస్తున్నందున రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీటీఎఫ్ నిరసన వారం పేరుతో వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను తక్షణం విడుదల చేయాలని, కనీసం రెండు డిఏ లైన దసరా కానుకగా ప్రకటించాలనీ, సిపిఎస్ ను రద్దుచేసి జీవో 57ను తక్షణమే అమలు చేయాలనీ, ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వవలసిన (పి ఆర్ సి ) వేతన సవరణ 8 సంవత్సరములు అయినప్పటికీ ఇంతవరకు దాని ఊసే లేదని, వెంటనే 12వ వేతన సవరణ కమిషన్ నియమించి 20% తాత్కాలిక భృతి ప్రకటించాలని, గత వేతన బకాయిలు, రిటైర్ అయినవి ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలు, ఏపీ జి ఎల్ ఐ ప్రావిడెంట్ ఫండ్ మొత్తాల చెల్లింపులు వెంటనే చెల్లించాలనీ, ప్రభుత్వం ఆరోగ్య మస్తు పథకం ద్వారా రాష్ట్రంలో అందరికీ 25 లక్షల వరకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధపడింది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా 25లక్షల వరకు పరిమితి పెంచాలనీ, యాప్లను, అస్త్రాస్త్రీయమైన అసెస్మెంట్ బుక్లెట్ విధానాల వలన బోధన సమయం తగ్గిపోతున్నందున వీటిని రద్దు చేసి యాప్ లను తగ్గించి బోధనకే పరిమితం చేయాలనీ. ప్రభుత్వం పై సమస్యలపై స్పందించి పరిష్కారం వైపు ఆలోచించాలని రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ పత్రికాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో నబి రసూల్ వారిస్, రాజశేఖర్ నాయుడు, రవికుమార్, శ్రీదేవి, మంజుల వాణి, రాజు, సాంబశివారెడ్డి, స్వర్ణ, గంగ, వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి శాస్త్రి, ఫరీద్, చలపతి, నాగరాజు, ఇంటియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మేలైన సాగు విధానాలతోనే నాణ్యమైన ఉత్పత్తులు

-జిల్లా వ్యవసాయాధికారిణి యూ.ఉమామహేశ్వరమ్మ




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మేలైన సాగు విధానాలను అవలంభించడం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చునని,దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా సహాయ సంచాలకులు యూ. ఉమా మహేశ్వరమ్మ, రాష్ట్ర కమీషనరేట్ నుంచి విచ్చేసిన సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు సూచించారు. నగరంలోని జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో గురువారం అనంతపురము, శ్రీ సత్యసాయి, కర్నూలు, ,నంద్యాల జిల్లాల డివిజన్ స్థాయి సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం మేలైన సాగు పద్ధతులపై నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు పంటల సాగులో మేలైన సాగు విధానాలను అవలంబించడం వలన తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో 14 వారాలలో చేపట్టవలసిన కార్యక్రమాలను కూలంకుశంగా వివరించారు. ఎఫ్పీవోల ద్వారా రైతులను పొలంబడి కార్యక్రమంలో నమోదు చేసుకొని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సర్టిఫికేషన్ పొందితే అట్టి ఉత్పత్తులను మేలైన ధరలకు మార్కెట్ చేసుకొనే అవకాశం వుంటుందని వివరించారు.గుంటూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనోత్పత్తి సంస్థ,విత్తన ధృవీకరణ అధికారి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జీఏపి సర్టిఫికేషన్ పొందడానికి నిర్వహించవలసిన రికార్డులు, పాటించ వలసిన నియమాల గురించి వివరించారు.

# ఇంటి స్థలాల కోసం సిపిఐ ధర్నా.. స్పందించిన అధికారులు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలో అర్హులైన ప్రతి ఒక్క పేదకు ఇంటి స్థలాలు అందించాలని డిమాండ్ చేస్తూ భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. సిపిఐ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి స్థానిక ప్రజలు కూడా మద్దతుగా నిలిచారు. గురువారం రోజున, సిపిఐ చేపట్టిన ధర్నాకు మద్దతుగా రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యక్షంగా వచ్చి, మండల వ్యాప్తంగా ఇంటి స్థలాలు లేని ప్రతి ఒక్కరికీ స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ ఆమరణ దీక్షను విరమించాలని కోరగా సిపిఐ నాయకులు దీక్షను విరమించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్ మాట్లాడుతూ మండలంలో ఇంటి స్థలం లేక ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందుబాటులో ఉన్న భూములను గుర్తించి, వారికి ఇంటి స్థలాలను కేటాయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తుంది. అర్హులైన పేదలకు ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ పేదల కోసం చేపట్టిన ఈ పోరాటానికి సమాజం నుంచి మంచి స్పందన లభించింది. అధికారులు హామీ ఇవ్వడం హర్షణీయమైన అంశం. మా డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీర్, పట్టణ కార్యదర్శి సర్మాస్ ఆబిదాబి, హనుమేష్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం మహిళ నేతకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పదవి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన మహిళ నేత నామాల బేబీ ప్రియాంక కు అనంతపురం జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేసి నియమించింది. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తానని తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# నా భర్త ఆచూకీ తెలపండి



**తాడిమర్రి , మేజర్ న్యూస్ :** మండలం శివంపల్లి గ్రామానికి చెందిన అల్లే వీరారెడ్డి అనే వ్యక్తి కనిపించడం లేదంటూ అతని భార్య శిరీష ఫిర్యాదు చేసినట్లు తాడి మర్రి ఎస్సై కృష్ణవేణి తెలిపారు, అల్లే వీరారెడ్డి 37 సంవత్సరాల వ్యక్తి అని పదవ తేదీ తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిపోయాడని రెండు రోజులు గడిచిన ఇంటికి రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు పై ఫోటోలను వ్యక్తి ఎవరికైనా ఎదురుపడితే ఎక్కడైనా ఉన్నట్లు తెలిస్తే 944090 1893 నెంబర్ కుఫోన్ చేయాలని కోరారు,

# ఫిల్మ్ ఫేర్ గ్లామర్ - స్టైల్ అవార్డ్స్‌తో బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ భాగస్వామ్యం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఫిల్మ్ ఫేర్ గ్లామర్, స్టైల్ అవార్డ్స్ 2025తో బ్లెండర్స్ ప్రైడ్ (ప్యాకేజ్డ్ తాగు నీరు) తమ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఇలా రెండు దిగ్గజపు శక్తులు ఒక చోట కలవడం ఫ్యాషన్, స్టైల్ మరియు ఎంటర్టైన్మెంట్ లో అత్యంత ప్రసిద్ధి చెందిన ముఖ్యమైన వేదికను ఏర్పాటు చేస్తుంది. దశాబ్దాలుగా, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ తో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ లో బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ శక్తివంతమైన ముద్రను వేసింది. భారతదేశపు దీర్ఘకాల గళంగా ఫిల్మ్ ఫేర్ స్టైల్, ఎంటర్టైన్మెంట్ లో నిలిచింది. ఇది తరతరాలుగా కీర్తి ప్రతిష్టలకు సారాంశంగా నిర్వచించబడింది. వారిద్దరు కలిసి, నిర్భయమైన ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తూ, తమ స్టైల్ స్టేట్మెంట్ తో తక్కిన వారిని అధిగమించి, ద వన్, వోన్లీ అనే నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించే వ్యక్తులు విజేతలుగా నిలిచే వేదికను రూపొందించారు.

# ఏపీ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఏపీ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పుట్లూరు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోలేదన్నా. ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న 4డిఏ లు, సీపీస్ రద్దు, పిఆర్సి కమిటీ నియామకం, ఐ.ఆర్ ప్రకటన విడుదల, బకాయిల చెల్లింపులు తదితర సమస్యలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి డేనియల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాలలో వివాహాలకు ఆర్థిక సాయం అందజేత

### - నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం చేతులమీదుగా లబ్ధిదారులకు సరుకుల పంపిణీ

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలో ఉన్న ముగ్గురు ముస్లిం కుటుంబాలలో వివాహ కార్యక్రమానికి గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహ వేడుకలకు సంబంధించి సరుకులను అందించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్యఅతిథిగా హాజరై వారికి ఆయన చేతులమీదుగా అందజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలోనూ అనేక కార్యక్రమాలను చేపట్టి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను ఆయన కొనియాడారు. నేటి సమాజంలో ఇతరులకు సేవ చేయడంలో ఎంతో మంచి కార్యమని వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాల్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇసాక్, జిలాన్, మసూద్ ఖాన్, సాదిక్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు

## లారీ డ్రైవర్ ఆకస్మిక మృతి



తాడిపత్రి, మేజర్ న్యూస్: లారీ డ్రైవర్ ఆకస్మికంగా మృతి చెందినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. పోలీసులు వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ లో మంగళవారం రాత్రి డ్రైవర్ నాగరాజు (40)అనే వ్యక్తి లారీ ని సైడ్ కు నిలిపి నిద్రించాడు. బుధవారం ఉదయం లారీల నిద్రిస్తున్న డ్రైవర్ ను గమనించిన స్థానికులు మృతి చెందినట్లు గమనించారు. ఈ విషయాన్ని రూరల్ పోలీసులకు అందించారు. పోలీసులు లారీ వద్దకు చేరుకుని గమనించగా లారీ క్యాబిన్ కి విరువైపులా తాళం వేసుకొని నిద్రించినట్లు గమనించారు. దీంతో డ్రైవర్ మృతి గుండెపోటు ఉన్నట్లు గా గమనించారు. ఈ విషయాన్ని మృతుడు డ్రైవర్ బంధువులకు, లారీ యజమానికి తెలియజేసి, తదుపరి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## గాలికుంట వ్యాధిని టీకాల ద్వారా అరికడదాం..

### కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పాడి పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ విడుదల చేశారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పాడి పశువులు పలు రకాల వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని, ఇందులో ప్రధానంగా గాలికుంట వ్యాధి ఒకటన్నారు. గాలికుంట వ్యాధి బారిన పడకుండా ముందస్తు టీకాలు వేసుకోవడమే ఉత్తమమైన మార్గమన్నారు. ఈ వ్యాధి అవగాహనకు సంబంధించి గోడపత్రాలను విడుదల చేశారు. ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలో పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అన్నదానం మహాదానం.. నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురం లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం నందు విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు డా. ధర్మవరం శ్రీనివాసరెడ్డి, వారి సతీమణి, ప్రభావతి, వారి చిన్న కుమారుడు సాయి శృతిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, వారి అన్న డి.తేజస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమము ఏర్పాటు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యం, జగన్నాథ్, సదాశివ, సుభద్రమ్మ పాల్గొన్నారు.

# గృహనిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలోని గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పథకం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 72,338 గృహాలు మంజూరు కాగా, అందులో 28,240 గృహాలు పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన 40,009 ఇండ్లలో 36,620 గృహాలు వివిధ దశలలో నిర్మాణం జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహాలను 15 అక్టోబర్ 2025 తేదీ నాటికి పూర్తిచేసి గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా నందు 9984 పూర్తి చేయుటకు లక్ష్యం ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ఈరోజు వరకు 5724 గృహాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిఉన్న 4260 గృహాలను పూర్తి చేయుటకు ఐదు వారాలకు మండల వారీగా లక్ష్యం ఇచ్చి చేయాలని ఆదేశించారు. పూర్తి అయిన గృహాలకు ఐహెచ్చెచ్ఎల్ఏ చేయించాలని, అడ్వాన్సుగా డబ్బులు ఇచ్చిన లబ్ధిదారులందరినీ చైతన్య పరచి పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కేరళ కాన్క్లేవ్‌కు అనంత మేయర్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : కేరళలోని కొచ్చిన్ లో జరిగే కాన్ క్లేవ్ - 2025 కు అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం కు ఆహ్వానం అందింది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో " కేరళ అర్బన్ పాలసీ 2025-50- ఆకాంక్షించే నగరాలు అభివృద్ధి చెందుతున్న సమాజాలు" అనే అంశంపై వివిధ ప్రాంతాల్లోని మేయర్లతో సమావేశం ఉంటుంది. కేరళ ప్రభుత్వం ఆధ్వర్యంలో అక్కడి స్థానిక సంస్థలు ఆధ్వర్యంలో ఈ కాంక్లేవ్ ను నిర్వహిస్తున్నాయి. మేయర్లతోపాటు వివిధ ప్రాంతాలకు చెందినటువంటి 1000 మంది నగరాలు పట్టణ ప్రాంత అభివృద్ధిలో నిష్ణాతులైనటువంటి ప్రతినిధులకు ఆహ్వానం అందింది. ఆంధ్రప్రదేశ్ నుంచి గుంటూరు, విశాఖపట్నం,అనంతపురం మేయర్లకు మాత్రమే అక్కడకు హాజరవ్వడానికి అవకాశం వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ కాన్క్లేవ్ కు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, మాల్దీవ్స్, శ్రీలంక దేశాల నుంచే కాకుండా విధ ప్రాంతాలకు చెందినటువంటి మేయర్లతో ఈ సమావేశంలో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని అనంతపురం మేయర్ వసీం తెలియజేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో అనంతపురం నగరం కు సంబంధించిన వివరాలను మాట్లాడడానికి తనకు అవకాశం దక్కిందని మేయర్ తెలియజేశారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని పల్లేపల్లి గ్రామానికి చెందిన బోయ నాగమ్మ, లేట్ అంజినయ్య కూతురు చౌడేశ్వరి(20) అనే వివాహిత గురువారం తెల్లవారు ఝామున ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు చౌడేశ్వరిని ఏడాది క్రితం కర్నాటకలోని కురుగోడుకు చెందిన చిరంజీవి అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసినట్లు తెలిపారు. ప్రసుత్తం నాలుగు నెలల గర్భవతి. ఆక్క ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల 1వ తేదీ సోమవారం పుట్టినిల్లయిన పల్లేపల్లికి వచ్చింది. 7వ తేదీ ఆదివారం భర్త చిరంజీవి వచ్చాడు. మూడు రోజుల నుండి భార్యాభర్తలు చిన్న చిన్న గొడవలు పడుతుండేవారు.ఆమె పై అనుమానం వ్యక్తం చేసేవాడు. మేము సర్దిచెప్పాము . అయినా నిరంతరం అనుమానం పడుతున్నాడని మనస్థాపం చెందిన చౌడేశ్వరి గురువారం తెల్లవారుఝామున ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తల్లి నాగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు మృతిదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.



## నూతన ఏడిని మర్యాద పూర్వకంగా కలిసిన జాప్ నాయకులు



అనంతపురం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఏడిగా పదవి బాధ్యతలు చేపట్టిన సి హెచ్ పురుషోత్తం లను( జాప్) జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి దుశ్శాలతో మెమేంటోల తో సత్కరించారు. అలాగే బదిలీపై వెళ్తున్న వేణుగోపాల్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ నాయకులు (జాప్ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, పుట్టపర్తి సమాచారం ఎడిటర్ గోగుల చక్రపాణి , శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా అధ్యక్షులు సద్దల ఆది నారాయణ,జర్నలిస్ట్ ధర్మవరం డివిజన్ అధ్యక్షులు దాసరి సురేష్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, సెక్రెటరీ మాలగుండ్ల శ్రీనివాసులు, రిటైర్డ్ ఆఫీస్ సిబ్బంది జి. రామన్న అమ్మినేని రాజేంద్రప్రసాద్ ,జి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురుగు ప్రవాహం.. పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ నుంచి పోలీస్ స్టేషన్ వరకు డ్రైనేజీ కాలువ పూర్తిగా పాడైపోయింది. మురుగు నీరు, చెత్తా చెదారం ముళ్ల పొదలు ఏర్పడ్డాయి. దీనితో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. మురుగునీరు ప్రవాహం కారణంగా దోమల వ్యాప్తి చెందుతున్నాయని కాలనీ వాసులు పోతున్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నా యని పేర్కొంటు న్నారు. కాలువలకు మరమ్మతులు చేపట్టాలని పంచా యతి అధికారులకు చెప్పిన ఫలితం లేకపోయిందని, కనీసం కాలువలను శుభ్రపరిచే కార్మికులు కూడా పట్టించుకోవడంలేదని మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి దాపురించడం సిగ్గుచేటు ప్రజలు పేర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు మురుగు రోడ్డుపై ప్రవర్తిస్తున్న చూసి చూడనట్లు వెళ్ళిపోతున్నారని, ఇప్పటికైనా వారు వారు చర్యలు తీసుకోవాలని మండల కేంద్ర రాష్ట్ర కోరుతున్నారు.





## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయోత్సవంపై బీజేపీ సంబరాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ 15 నెలలపై పాలనపై నగరంలోని సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతంగా ముగియడంతో గురువారం నగరంలోని బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని ఆర్థిక, రక్షణ, సాంకేతిక రంగాల్లో కొత్త శిఖరాలకు తీసుకెళ్తూ, సబ్కా సాథ్- సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్ సిద్ధాంతంతో కోట్లాది ప్రజల మనసులు గెలుచుకున్నారని, ఆయన దూరదృష్టి వల్లే నేడు భారతదేశం ప్రపంచ శక్తిగా నిలుస్తోందన్నారు.మోదీజాతీయ నాయకత్వం, చంద్రబాబు అభివృద్ధి దృష్టి, పవన్ కళ్యాణ్ యువజన శక్తి, పీవీఎన్ మాధవ్ నిబద్ధత,ఈ నాలుగు శక్తులు కలిసినప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అనంతపురము పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్,బీజేపీ యువమోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తోట సూర్య ప్రకాష్ ,రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, అరవింద్,భరత్ కృష్ణ,ఉప్పు శ్రీనాథ్, తేజేశ్వర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శాంతకుమార్,ఎస్సీ మోర్చా నాయకులు శింగనమల ప్రసాద్,బీజేపీ నాయకులు దేవిరెడ్డి లక్ష్మీదేవమ్మ, పామిశెట్టి నాగరాజు,జిల్లా కార్యదర్శి మల్లిక ,చైతన్య,నాగేంద్ర, ఎస్సీ మోర్చా మలోబులు,ఒబిసి మోర్చా నాగేంద్ర,ఎస్టీ మోర్చా కేశవ నాయక్,మంగ్లీ లాల్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి పార్టీ గుర్తింపు

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ పటిష్టత అభివృద్ధి. ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ పథ కాలను ప్రజలకు చేర వేయడంలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి పార్టీ తగు ప్రాధాన్యత, గుర్తింపు అందజేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసులు యాదవ్, గురువారం తనను కలిసిన మండల తెలుగుదేశం నాయ కులతో పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వ హించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్య క్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన కూటమి సభ్యులకు ఆయన అభినం దనలు తెలిపారు. గురువారం మండల తెలుగుదేశం నాయ కులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా స్థానిక నాయకులు కార్య కర్తలు చర్యలు చేపట్టాలని, పార్టీ పటిష్టత క్రమశిక్షణతో కృషి చేస్తున్న వారిని పార్టీ గుర్తించి తగు ప్రాధాన్యత అంది స్తుందన్నారు. ప్రతి కార్యకర్త నాయకులు తమ ప్రాంతాలలో పార్టీ పట్టిష్టతకు కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, కొండగట్టుపల్లి పంచాయతీకి చెందిన పలువురు నాయ కులు రాష్ట్ర అధ్యక్షుని కలసి ఘనంగా సత్కరించారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించినందుకు అధికారులకు కృతజ్ఞతలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : లోచర్ల పంచాయతీ మామిల్లకుంట క్రాస్ లో నీ దళిత వాడలో గత 6 సంవత్సరాలుగా విద్యుత్ సమస్య నెలకొనడంతో దానిని ఇటీవల అధికారులు పరిష్కరించడంతో వారికి కాలనీవాసులు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో విద్యుత్ సమస్యను గతంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ,స్థానికులు, కలసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వారు స్పందించి గురువారం గ్రామానికి చేరుకొని సమస్యను పరిష్కరించారు. విద్యుత్ శాఖ ఏవో వెంటనే స్పందించి దళిత కాలనీలోకి వచ్చి అక్కడే నివసిస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకు రావాలని, గ్రామంలో రెండు నెలలులోగా విద్యుత్ నియంత్రికను ఏర్పాటు చేసి శాశ్వతంగా విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు ,కార్మిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏవో కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కమిటీ నాయకురాలు కురబ రమాదేవి, గౌరమ్మ, పోతక్క, భాగ్యమ్మ, లక్ష్మీదేవి, మనీ, తిరుపాలమ్మ ఉన్నారు.

# అరకొర హామీలను నెరవేర్చి... అన్నీ అమలు చేశామని అబద్ధాలు చెబుతారా?

### - నిరుద్యోగ భృతి,ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే ఫించన్ల హామీలు ఏమయ్యాయి..?
### - సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబద్ధాలు
### - వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అరకొర హామీలను నెరవేర్చి... సూపర్ సిక్స్‌లో అన్ని మామీలను నెరవేర్చామని. అనంతపురము సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబాద్ధాలు మాట్లాడటం సిగ్గుచేటని వైఎస్ఆర్‌సీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. గురువారం వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ -సూపర్ హిట్ కూటమి పార్టీల సభ జరిగితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా కలెక్టర్లు, అధికారులంతా వారం రోజుల నుంచి కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి రాజకీయ పార్టీల సభకు జనసమీకరణ చేయడం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి ఉంటే తప్పట్లు కొట్టండి అంటూ అడుక్కోవడం ఎందుకు అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్‌లో ఉన్న 20 లక్షల ఉద్యోగాల కల్పన, రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారని,ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఎంత మందికి వచ్చిందో,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఎంత మందికి వస్తోందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. హంద్రీనీవా, గాలేరు నగరికి పునాదులు వేసి గంప మట్టి కూడా తీయని చరిత్ర,హంద్రీ నీవాను 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించి రాయలసీమకు ద్రోహం చేసింది చంద్రబాబే అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 40 టీఎంసీలకు మార్చి హంద్రీనీవా 90 శాతం పూర్తి చేశారన్నారు.అనంతపురం జిల్లా ఇప్పుడు సస్యశ్యామలం అయిందన్నా..ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా మారిందన్నా.. అది వైయస్ఆర్ కృషి ఫలితమే అన్నారు. వైఎస్ జగన్‌ది దృతరాష్ట్ర కౌగిలి కాదని,,చంద్రబాబుదే దృతరాష్ట్ర కౌగిలి అన్నారు. చంద్రబాబు దృతరాష్ట్ర కౌగిలిలో ఎన్టీఆర్ ఎలా బలి అయ్యారో అందరికీ తెలుసునని, పిల్లనిచ్చి రాజకీయ బిక్ష పెట్టి ఎన్టీఆరే బలయ్యారన్నారు. సూపర్ సిక్స్ సభలో బీజేపీ అధ్యక్షుడు మాధవ్ కూడా నిన్న సభలో పొగడడానికే పరిమితం అయ్యారని, గతంలో బీజేపీ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ గురించి ఎందుకు మాట్లాడలేదన్నారు.సంపద సృష్టిస్తా.. ఆదాయం పెంచుతా అంటూ 15 నెలల్లో రూ.2 లక్షల కోట్లు అప్పులు చేయడంలో సూపర్ హిట్ అని ప్రశ్నించారు. ఆర్డీటి సంస్థ 50 ఏళ్లుగా నిస్వార్థంగా అనంతపురము జిల్లాలో పేదలకు సేవలు అందిస్తోంది. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ విషయంలో ఒక్క ప్రజాప్రతినిధి కూడా నిన్న వేదికపై మాట్లాడలేదని, సీఎం చంద్రబాబుతో హామీ కూడా ఇప్పించలేక పోయారని విమర్శించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కరువు భత్యం, మధ్యంతర భృతి ప్రకటించాలి.. ఎస్‌టియు



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మౌనం వీడి ఉద్యోగ, ఉపాధ్యా యులకు చెల్లిం చాల్సిన డిఏలు, 30 శాతం మధ్యంత రభృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమి కోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న డి ఏ లను, ఐఆర్ ను ప్రకటించాలని, అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి కమిషనర్ రాజీనామా చేసినం దున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితి లోపు నివేదిక తెప్పిం చుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సూచికకు అనుగు ణంగా డి ఎ లను, పి ఆర్ సి ని ప్రకటించి ఉద్యోగులకు ఉపశ మనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. గత కొన్ని దశాబ్దా లుగా కొత్త పిఆర్సి అమలుకు కొంత సమయం తీసుకుంటు న్నందున, ఈ లోపు ఉద్యోగులకు మధ్యం తర భృతి (ఐ.ఆర్) ని ప్రకటించే ఆనవాయితీ ఉందని, వాస్తవానికి 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు చేయాలని కానీ ఇంతవరకు అమలు కాలేదని తెలిపారు. ఇప్పటికే రెండు సంవ త్సరాల పైగా ఆలస్య మైందని,ఈ విధంగా ప్రతి పిఆర్సి అమలు ఆలస్యమౌతున్నందున ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతు న్నారని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఉద్యోగి ఆకాంక్షలకు అనుగు ణంగా ఉంటుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందని తెలిపారు. వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని, పెండింగ్ డిఏ లను ప్రకటించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. 11వ పీఆర్సీ అమలు సందర్భంలో జరిగిన నష్టాన్ని, లోపాలను ఈ పీఆర్సీ లో సరిదిద్ది న్యాయం చేస్తారని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదురుచూ స్తున్నారని తెలిపారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాప్లను, ఆన్లైన్ పనులను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్, జాఫర్ , జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు ఎన్ వి ఎన్ ప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, జగదీష్, సీనియర్ నాయకులు మారుతి కుమార్, మోహన్, నాగేంద్ర, సుందర సుకుమార్, తిరుపాల్ నాయక్, దామోదర్ నాయుడు, రామకృష్ణయ్య, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన పురం టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురంలో జరిగిన ఎస్సీ కార్పొరేషన్ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవికి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ టిడిపి నాయకులు సుమో శీను, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ జక్కల ఆదిశేష మృతి..
### నివాళులర్పించిన వైకాపా నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి మాజీ జడ్పిటిసి, వైఎస్ఆ ర్సిపి సీఈసీ సభ్యులు జక్కల ఆదిశేషు అనారోగ్యముతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నల్లమాడ వైయస్సార్సీపి నాయకులు గురు వారం తనకల్లు మండలం బొంతలపల్లి గ్రామానికి చేరుకొని భౌతికకాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించి అనంతరం అంత్య క్రియలలోపాల్గొన్నారు. ఆదిశేషు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళుల ర్పించిన వారిలో మండల కన్వీనర్ చిట్టిబాల ఆది నారాయణ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పోరకల రమణ ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీకేశవరెడ్డి, మండల వైస్ ఎంపీపీ కాల సముద్రం సూర్య నారాయణ, నల్లమాడ 3 ఎంపీటీసీ శివారెడ్డి, యువ నాయకులు సతీష్ యాదవ్, నాగరాజు నాయుడు, సుబ్బరాయనపల్లి ఎస్సీ సెల్ నాయకులు కే. లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## ఉపాధికి వెళ్లి అనారోగ్యంతో కూలీ మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉపాధి కోసం కేరళకు వెళ్లి తీవ్ర అనారో గ్యానికి గురై స్వ గ్రామానికి తిరిగి వస్తుం డగా మార్గమధ్యలో సానేవారి పల్లి కి చెందిన రాయుడు అనే కూలిమృతి చెందాడు. గ్రామస్తు తెలిపిన విరాళాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సానివారిపల్లికి చెందిన చంద్రాయుడు ఉపాధి నిమిత్తం కేరళ కు వెల్లాడని. గత కొద్ది రోజులుగా అనారో గ్యానికి గురికాగా అక్కడే చికిత్స పొందు తున్నాడని, తిరిగి వస్తుం డగా దారి మధ్యలో తమిళనాడు రాష్ట్రం లో మృతి చెందడం జరిగిందన్నారు. అక్కడి పోలీసులు అందించిన సమా చారం మేరకు మృతు డిని గ్రామానికి తరలించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురు వారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కి ఏఐవైఎఫ్ నాయ కులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అశోక్, సహాయ కార్య దర్శి హరి మాట్లాడు తూ మండల కేంద్రం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కదిరి ,పులివెందుల పట్టణాలకు వెళ్లి చదువుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని వచ్చే సంవత్సరం తలుపుల లోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పురం టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురంలో జరిగిన ఎస్సీ కార్పొరేషన్ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవికి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ టిడిపి నాయకులు సుమో శీను, దళిత నాయకులు పాల్గొన్నారు.




# యూరియా కొరతపై సభ్యుల నిలదీత

### - పలు శాఖల నివేదికలు చర్చకు రాకుండానే ముగిసిన మండల సర్వసభ్య సమావేశం




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రైతు సేవా కేంద్రాల్లో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు, ఉపాధి హామీ పనుల్లో అక్రమాలపై మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇష్టారాజ్యంతో రైతులు, ప్రజల సమస్యలు పట్టించుకోలేదని...ఆయా శాఖల మండల స్థాయిల అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ధ్వజమెత్తారు. అనంతపురము రూరల్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి చంద్ర,వైఎస్ ఎంపీపీ క్రిష్ణారెడ్డి, ఎంపీడీవో దివాకర్ హాజరయ్యారు. తొలుత శాఖల వారిగా ప్రగతి నివేదికలు, అమలౌతున్న సంక్షేమ పథకాలను మండలస్థాయి అధికారులు సమావేశంలో వివరించారు. అయితే ప్రధానంగా వ్యవసాయశాఖకు సంబంధించి ఏవో వెంకటకుమర్ మాట్లాడుతుండగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రామాల్లో యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందలపై నిలదీశారు. గ్రామాల్లో ఆర్ఎస్కె కేంద్రాలల్లో, ఫర్టిలైజర్స్ షాపులు చూట్టు తిరుగుతున్నా యూరియా లేక రైతులు వెనుతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు అవసరమైన యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడంలో వ్యవసాయాధికారులు విఫలం చెందారని ధ్వజమెత్తారు. ఏవో స్పందింస్తూ త్వరలోనే ఆర్ఎస్కె కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఉపాధి హామీ పనులపై ఏపివో మాట్లాడుతుండగా కట్టకిందపల్లి గ్రామంలో పదేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తికి ఉపాధి హామీ పనులు చేసినట్లు బిల్లు పెట్టి సొమ్ము స్వాహా చేశారని,...పనులకు వెళ్లని వారికి సిబ్బంది బిల్లులు పెట్టి వేల రూపాయిలు స్వాహా చేస్తున్నారని...దీనికి ఎవరూ సమాధానం చెబుతారని..ఎవరి చర్యలు తీసుకుంటారని ఆ గ్రామ సర్పంచ్ ప్రశ్నించారు. ఎంపీడీవో దివాకర్ స్పందింస్తూ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరిగి ఉంటే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదే విధంగా పంచాయతీలో ఉన్న నిధులను అభివృద్ధి పనులకు వాడుకోకూడదని ఈవోర్డీవో చెబుతున్నారని... పంచాయతీ అభివృద్ధికి నిధులు ఖర్చు పెట్టే అధికారం గ్రామ సర్పంచ్‌కు లేదా అని ప్రశ్నించారు.

### పలు శాఖలపై చర్చ జరగకుండానే ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కావాల్సిన మండల సర్వసభ్య సమావేశం సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైంది. సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం, వెలుగు, పశుసంవర్ధక, ఐసిడిఎస్,ఉపాధి హామీ, గృహ నిర్మాణ శాఖల అధికారులు మాత్రం ప్రగతి నివేదికలు, సంక్షేమ పథకాలను వివరించారు. హార్టికల్చర్, విద్యుత్, పౌరసరఫరాలు, ఆర్‌డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమ, రెవిన్యూ, తదితర శాఖల పై ప్రగతి నివేదిక, అభివృద్ధిపై చర్చ జరగకుండానే.. మధ్యాహ్నం భోజన సమయం కావడంతోనే 1:30 నిముషాలు కావడంతో సమావేశం ముగించారు.

## ఎస్సీ యువతకు సబ్సిడి రుణాలు అందించాలి

### - ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవికి ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుల విజ్ఞప్తి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాదిగ యువతకు విరివిగా సబ్సిడి రుణాలను అందించాలని ఆదుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యూ.రమణ ఆధ్వర్యంలో గురువారం నగరంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవిని కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను అరకొరగా కాకుండా... పేదరికం, చదువుకుని ఉద్యోగాలు లేని యువతి,యువలకు స్వయం ఉపాధి కోసం సబ్సిడి రుణాలను, పాడి పరిశ్రమ కింద మాదిగలకు సబ్సిడి రుణాలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న,జిల్లా నాయకులు సంజీవులు, నరేంద్ర, పాల్గొన్నారు.

## పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం రిజిస్ట్రేషన్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డికు కుష్బు కొఠారి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్‌లకు జిల్లాలోని కొత్త, రెన్యువల్స్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ, కాపు, మైనారిటి విద్యార్థులందరూ 2025-26 విద్యా సంవత్సరానికి రిజిస్ట్రేషన్ సౌకర్యం ఆయా కళాశాల యాజమన్యాల జ్ఞానభూమి లాగిన్ సర్వీస్ కల్పించడం జరిగిందని..త్వరిగతిన విద్యార్థుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభ మూడు నెలల్లోనే కొత్త విద్యార్థులు, రెన్యువల్స్ విద్యార్థులతో రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తి చేయాలని, రిజిస్ట్రేషన్ పొడగింపు ఉండదని, ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థితో ఆధార్ అథెంటికేషన్ తీసుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి స్థానిక సచివాలయంలో మాత్రమే ఫైవ్ స్టేప్ వాలిడేషన్ పక్రియ పూర్తి చేయించాలని, ఈ విషయాన్ని అన్ని కళాశాలల యాజమాన్యాలు, సచివాలయాల సిబ్బంది గమనించి త్వరితగతిన రిజిస్ట్రేషన్ పక్రియను పూర్తి చేయాలని డి.డి తెలియజేశారు.

# సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభతో జిల్లాకు ఒరిగిందేమిలేదు

### - ఒక్క పరిశ్రమ ప్రకటించలేదు... నిరుద్యోగ భృతిపై ప్రకటన లేదు -వైఎస్ఆర్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు నాయక్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనపై అనంతపురములో నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క పరిశ్రమ కాని.. నిరుద్యోగ ఉపాధి, భృతి, కాని ప్రకటించలేదని... ఈ సభలో జిల్లాకు ఒరిగేగిందేమి లేదని వైఎస్ఆర్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు నాయక్ విమర్శించారు. గురువారం నగరంలో ఆయన వైఎస్ఆర్‌సీపీ జిల్లా ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే.ఆనంద్ , శింగనమల ఎస్టీ సేల్ నియోజకవర్గం మాజీ మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్ సీనా, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఎరుకుల సేవ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే ముసలయ్య, ఆదివాసి ఎరుకుల సేవ సంఘం అనంతపురం జిల్లా కన్వీనర్ సాకే. బ్రహ్మయ్య, గిరిజన సంఘం సీనియర్ నాయకులు జి మల్లికార్జున నాయక్‌తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రిలు ఉమ్మడి జిల్లాకు వరాలు కురిపిస్తారని ప్రజలు ఎదురు చూశారని, వారి ఆశలను ఆడి ఆశలు చేశారని విమర్శించారు.జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలను అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రజలు గెలిపిస్తే బహిరంగ సభలో ఒక్క నియోజకవర్గానికి కూడా పరిశ్రమలు కానీ అభివృద్ధి పనులు కానీ ఏ ఎమ్మెల్యే కూడా అడగకపోవడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ కార్పొరే షన్ల ద్వారా సబ్సిడి రుణాల కోసం లబ్దిదారులతో ధరఖాస్తు చేయించారని... ఇంత వరకు నగదు జమ కాలేదని.. అసలు ఏమయ్యా యోవో ప్రజలకు తెలియదని, బాబు సూరిటి ప్రజలకు వెన్నుపోటు గ్యారెంటీ అనే విషయం మరొకసారి స్పష్టమైం దన్నారు. ఉమ్మడి అనంతపురములో జిల్లా ఎస్సీ బాలికపై సాముహిక అత్యాచారం జరిగినా, ఎస్టీ యువతిను హత్య చేస్తే ఘటనలపై నిందితులపై చర్యలు తీసుకు ని ..బాధిత కుటుంబాలకు న్యాయం చేయలేదన్నారు. జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) సేవలను నిలిపి వేసినప్పటికీ వాటి గురించి కూడా ముఖ్య మంత్రి నోరు మెదపకపోవడం మాట్లాడకపోవడం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు.



# జేఎన్టీయూఏ 16వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో 16వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశాన్ని యూనివర్సిటీ ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఆచార్య టి. నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి, స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ అయిన ఆచార్య హెచ్. సుదర్శన రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంనకు విశ్వవిద్యాలయ అధికారులు రిజిస్ట్రార్ ఆచార్యఎస్. కృష్ణయ్య, డి ఏ పి ఆచార్య ఎస్ వి సత్యనారాయణ, డి ఈ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, జేఎన్టీయూఏ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, జేఎన్టీయూఏ పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి. విష్ణువర్ధన్, సి ఈ ఏ ఫిజికల్ డైరెక్టర్ ఆచార్య బి. జోజి రెడ్డి, ఎస్.కె యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్యులు ఎం.వి. . శ్రీనివాసన్, రాజీవ్ గాంధీ మేమోరిల్ కాలేజీ అఫ్ టెక్నాలజీ, నంద్యాల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ. పి. వెంకటేష, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సి. సతీష్, జేఎన్టీయూఏ స్పోర్ట్స్ సెక్రటరీ ఆచార్య టి. నారాయణ రెడ్డి, పాల్గొన్నారు. 2024-25 సంవత్సరంలకు సబందిచిన క్రీడల యొక్క వివరాలను వివరించి, 2025 -26 సంవత్సరమునకు సబందిచిన వివిధ క్రీడలను నిర్వహించవలసిన కాలేజీలను మరియు క్రీడల అభివృద్ధికి సంబందిచిన విషయాలను స్పోర్ట్స్ కౌన్సిల్ కు వివరించారు. ఆల్ ఇండియా, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటిలలో ఎక్కువ పథకాలు సాధించే విధంగా ప్రణాళిక రూపకల్పన చేసుకోవాలని విశ్వవిద్యలయ ఉపకులపతి, స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ అయిన ఆచార్య హెచ్. సుదర్శన రావు, సూచించటం జరిగింది. 2025- 26 సంవత్సరానికి సంబంధించి అల్ ఇండియా మరియు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటిలలో పాల్గొనేందుకు యూనివర్సిటీ అధికారులు తగిన అర్థిక వనురులకు అనుమతి ఇవ్వడం జరగింది. విశ్వవిద్యాలయ క్రీడలకు సంబందిచిన వసతులు ఏర్పాటు చేయవలసిందిగా ఉపకులపతి సూచించారు.

# ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



మడకశిర, రూరల్ న్యూస్: వైఎస్ఆర్సిపి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ తనయుడు జయరాజు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నాయకులు బ్రెడ్లు, పండ్లు, బిస్కెట్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు జీవితంలో మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఎంపీ మిథున్ రెడ్డి మంచి ఉన్నతమైన పదవులు పొంది మంచి ఆరోగ్య ఆయుష్షులతో జీవించాలని మిథున్ రెడ్డి పై ఉన్న అక్రమ కేసుల నుండి తొలగించి, శాశ్వత బెయిల్ మంజూరు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అధ్యక్షులు సతీష్ కుమార్, కౌన్సిలర్స్ అన్సర్ ఖాన్ ,శ్రీనివాసులు కో ఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు ఓం కుమార్, సుధీర్ రెడ్డి ,మధు, నరసింహప్ప నవీన్ కుమార్,రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

మడకశిర, రూరల్ న్యూస్: మండల పరిధిలోని కదిరేపల్లి, భక్తరహళ్లి, ఆర్ అనంతపురం గ్రామ పంచాయతీలోని రైతు సేవా కేంద్రం వద్ద గురువారం 450 మంది రైతులకు 252 బస్తాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు,మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో కూడా రైతులకు యూరియా పంపిణీ చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి రైతుకు యూరియాను అందిస్తామని ఏవో తిమ్మప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# క్వాంటమ్ వాలి హ్యాకథాన్ - 2025 సెమీ ఫైనల్ పోటీలు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం వారి ఆధ్వర్యంలో అమరావతి క్వాంటమ్ వాలి హ్యాకథాన్ - 2025 సెమీ ఫైనల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు మాట్లాడుతూ.. క్వాటం టెక్నాలజీ చాలా అద్భుతమైన పలితాలను ఇస్తుందని, సమీప భవిష్యత్ లో కంప్యూటింగ్ ప్రపంచం తీరు తెన్నులను మార్చే సత్తా ఉందని నొక్కి చెప్పారు. ఈ పోటీలలో ఉమ్మడి కర్నూలు, అనంతపురం లోని వివిధ డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, విశ్వవిద్యాలయ కళాశాలల నుండి రెండు జట్లు చొప్పున పాల్గొన్నారు. మొత్తం పది విభాగాలకు సంబంధించిన క్వాటం టెక్నిక్స్ ను మరియు అల్గారి ధమ్స్ ను ప్రజెంట్ చేయడం జరిగినది. డీప్ ఇన్ఫినిటీ. ఏఐ లండన్ సీఈవో డాక్టర్ బి. రామకృష్ణ, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎస్కేయూ నుండి డాక్టర్ సి. చంద్ర మౌళి, గణిత ఆచార్యులు ఇ. కేశవ రెడ్డి, ఫిజిక్స్ ఆచార్యులు పి. పద్మ సువర్ణ, కంప్యూటర్ సైన్సు ఆచార్యులు ఎ.పి. శివ కుమార్, న్యాయ నిర్ణేతలుగా వ్యవరించారు. ప్రతి విభాగం నుండి మొదటి, రెండవ స్థానం పొందిన జట్లు అమరావతిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఫైనల్ పోటీలలో పాల్గొంటారు. ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు దూర దృష్టి తో అమరావతిలో క్వాంటం వ్యాలీని స్థాపించారని ఆచార్య ఎస్.వి.





సత్యనారాయణ ప్రారంభోత్సవ సభలో కొనియాడారు. ముగింపు కార్యక్రమంలో ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ క్వాటం టెక్నాలజీ భవిష్యత్ లో కంప్యూటింగ్ రంగం రూపు రేఖలను మార్చివేయగలదని అబిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులంతా ఇలాంటి కొత్త టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డిఎఫ్డి ఐసి ఆచార్య సి. శోభాబిందు, కోఆర్డినేటర్స్ ఆచార్య కే. మాధవి, ఆచార్య ఆర్. రాజశేఖర్, ఆచార్య ఎ.పి. శివ కుమార్ పాల్గొన్నారు. ఏపీ ఎస్ సి హెచ్ ఈ అడ్వైజర్ గా డాక్టర్ రాజేంద్ర వ్యవరించారు. సీనియర్ ఆచార్యులు ఆచార్య ఎ. ఆనందరావు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, కంప్యూటర్ సైన్సు విభాగ ఆచార్యులు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నర్సింగ్ అసోసియేషన్‌కు ఎలాంటి కోర్టు కేసులు లేవు

## - జిల్లా కార్యదర్శి లతా

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ కార్యవర్గానికి సంబంధించి ఎలాంటి కోర్టు కేసులు లేవని జిల్లా నర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి లతా తెలిపారు. గత ఏడాది పూర్తి కో-ఆపరేటివ్ సొసైటీ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ఆధారంగా రాష్ట్ర అసోసియేషన్ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందన్నారు. ఆయా జిల్లాల కార్యవర్గ సభ్యులు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి నూతన కార్యవర్గాన్ని గత ఏడాది ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ అసోసియేషన్కు సంబంధించి ఎలాంటి కోర్టు కేసులో లేవని ఆమె స్పష్టం చేశారు.

# నల్ల రిబ్బన్లతో నిరసన



మడకశిర,, రూరల్ న్యూస్: మండల పరిధిలోని మెలవాయి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు లత రామకృష్ణ ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ నిరసన వారం" లో భాగంగా ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్ లను ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైనా 4డి ఏ ల విడుదల, సిపిఎస్ రద్దు, పిఆర్సి కమిటీ నియామకం,ఐ ఆర్ ప్రకటన విడుదల, బకాయిల చెల్లింపు , హెల్త్ కార్డు పరిమితి పెంపు అదేవిధంగా అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వారు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిఎన్ఎఫ్ జిల్లా కార్యదర్శి లత రామకృష్ణ, గంగన్న, రంగలక్ష్మి, రామాలక్షి, మహబూల్ జాన్, తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారిని రక్షించే బాధ్యతను లోకేష్ బాబు తన భుజస్కందాలపై వేసుకున్నారు

## - ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారిని రక్షించి, క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యతను మంత్రి లోకేష్ బాబు తన భుజస్కందాలపై వేసుకున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఓ ప్రకటనలో వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనంతపురం నగరంలో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ సమావేశాన్ని కూడా బాధితుల రక్షణ కోసం ఆయన రద్దు చేసుకున్నారని వివరించారు. నేపాల్ బాధిత కుటుంబాలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా భావించి విజయవాడలోని రియల్ టైం గవర్నెన్స్ వార్ రూమును కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చివేశారన్నారు. ఆన్లైన్ ఫోన్ ద్వారా బాధితులను పరామర్శిస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి బాధితులు ఏ ఏ ప్రాంతాల్లో ఉన్నారో మ్యాపింగ్ చేయించి వారికి అవసరమైన వసతి, ఆహారం, నీరు ఏర్పాటు చేయించారన్నారు. ఆపదలో ఉన్న వారి పట్ల మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను లోకేష్ బాబు చక్కగా చాటి చెప్పారన్నారు. కేంద్రం అండ, సమన్వయంతో నేపాల్లో తెలుగు బాధితులను రాష్ట్రానికి తిరిగి చేర్చడానికి పక్క వ్యూహంతో ముందుకు కదిలారన్నారు. ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయించి 215 మందిని సురక్షితంగా రాష్ట్రాన్ని చేర్చడానికి కీలక పాత్ర పోషించాలన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి ఆపదలో ఉన్న రక్షించి, సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని నారా లోకేష్ ఈ సంఘటనలతో మరోసారి రుజువు చేశారన్నారు. 2025 జూన్లో కాంబోడియాలో ఉద్యోగుల ఆఫర్లతో మోసపోయిన మీసాల ఆదిబాబాబును లోకేష్ బాబు రక్షించటానికి ఇదే విధంగా కృషి చేశానని గుర్తు చేశారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడంలోనూ, గల్ఫ్ దేశాల్లో ఆపదలో పడ్డ తెలుగు వాళ్ళని రాష్ట్రానికి రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం నేపాల్ లో ఉన్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువస్తుండటం ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యత, మానవతాదృక్పథాన్ని స్పష్టం చేస్తోందన్నారు. అయితే వైకాపా అధినేత జగన్ రెడ్డి నుండి సానుకూల స్పందన కానీ, మానవత దృక్పథం కానీ కనిపించకపోవడం శోచనీయమన్నారు.